RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 304 | గురువారం 05 - 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## ఇందిరమ్మ ఇళ్లపై
# అదిరిపోయే అప్డేట్..




ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు

తమ ప్రభుత్వం పేదల మేలు కోసం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## ఎర్రగడ్డ ఘటనపై ప్రభుత్వం సీరియస్..
# ఫుడ్ కాంట్రాక్టర్, ఆర్ఎంవో డాక్టర్

- రోగులకు కలుషితాహారం సరఫరాపై ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- ప్రస్తుతం ఉస్మానియాకు చెందిన వైద్యుల బృంధాన్ని ఎర్రగడ్డకు రప్పించి పర్యవేక్షిస్తున్నారు.
- రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చక్కెర పరమాన్నం రోగులకు పెట్టారు.



హైదరాబాద్ : ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్? అయ్యింది. రోగులకు కలుషితాహారం సరఫరాపై ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆస్పత్రిలో ఆహార పదార్థాలు సరఫరా చేసే కాంట్రాక్టర్ జైపాల్ రెడ్డితో పాటు, ఆర్ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. ఈ ఘటనలో భూపాల్‌పల్లికి చెందిన కరణ్ అనే యువకుడు తీవ్ర అస్వస్థతకు గురై చనిపోగా మరో 92 మంది రోగులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. సీఎం రేవంత్‌ను కలిసిన ట్రైనీ ఐఏఎస్‌లు కలుషితాహారం ఘటనకు ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ జైపాల్ రెడ్డి మిగతా..2లో

## సైన్యంపై గతంలో చేసిన
# వ్యాఖ్యలపై విచారణ



"ఆర్మీని కించపరచొద్దు" అంటూ రాహుల్‌కు హైకోర్టు హితవు

వాక్ స్వాతంత్ర్యానికి హద్దులున్నాయని వ్యాఖ్య

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి అలహాబాద్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైన్యంపై గతంలో ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మన సైన్యాన్ని కించపరిచేలా మాట్లాడే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేసింది. గతంలో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల భారత మిగతా..2లో

## వెన్నుపోటు దినం
# నిర్వహించిన వైసీపీ



- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది
- వెన్నుపోటు పదానికి జగనే పేటెంట్ రైట్స్ తీసుకున్నారని షర్మిల ఎద్దేవా
- ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, ఆయన కూడా వెన్నుపోటుదారుడేనని వ్యాఖ్య

వెన్నుపోటు అనే పదానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్.... ఆ పదానికి పేటెంట్ హక్కులు కూడా మిగతా..2లో

## ఈ నిర్ణయాలకు
# కేబినెట్ ఆమోదం


### వన్ టైం సెటిల్‌మెంట్ కింద వయబిలిటీ ఫండ్ ఇవ్వాలని కేబినెట్

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ అమరావతిలో సమావేశమైంది.
- అభివృద్ధి కోసం రూ.13.50 కోట్ల నిధుల విడుదలకు కేబినెట్ ఆమోదం
- ఈ సమావేశంలో భాగంగా సీఎం చంద్రబాబుకు కేబినెట్ అభినందనలు తెలిపింది.
- ఉద్దానంకు రూ. 5.75 కోట్లు, కుప్పంకు రూ. 8.22 కోట్లు కేటాయించనున్నారు.
- రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటునకు మంత్రి వర్గం ఆమోదం.
- పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ప్రోత్సహించడం కోసం నిబంధనలను సైతం సవరించామని స్పష్టం



అమరావతి, జూన్ 04: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ సచివాలయంలో కేబినెట్ బుధవారం సమావేశమైంది. ఈ భేటీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను రాష్ట్ర గృహ మిగతా..2లో

## బెంగళూరు తొక్కిసలాటపై
# స్పందించిన పవన్ కళ్యాణ్




## ఆర్సీబీ విక్టరీ సంబరాల్లో విషాదం
## తొక్కిసలాటలో పదకొండు మంది మృతి!




## తొక్కిసలాట ఘటనపై
# స్పందించిన సీఎం



- బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించారు.
- మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు.
- గాయపడిన వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.
- చనిపోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు

అమరావతి, జూన్ 04: కర్ణాటక రాజధాని బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో చాలా మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన తనను బాధించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మిగతా..2లో

## రాష్ట్రవ్యాప్తంగా 'వెన్నుపోటు దినం'కు
# భారీ స్పందన వచ్చిందని


- చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఒక్క హామీ నెరవేర్చలేదన్న జగన్
- ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపణ
- ప్రజల ఆవేదన, ఆగ్రహం వెల్లువెత్తిందన్న వైసీపీ అధినేత
- న్యాయం, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టీకరణ



చంద్రబాబు అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయిందని, ఈ సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా దారుణంగా మోసం చేశారని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని, అందుకే జూన్ 4వ తేదీని 'వెన్నుపోటు దినం'గా పాటిస్తున్నామని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తమ ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని జగన్ పేర్కొన్నారు. జగన్ ఈ మేరకు నేడు సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు ఏడాది పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సరిగ్గా ఏడాది క్రితం, జూన్ 4న, చంద్రబాబు ఎన్నో గొప్ప వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు, కానీ ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బదులుగా, ఆయనను నమ్మిన ప్రజలనే దగా చేశారు. ఆయన అసత్య ప్రకటనలు, విఫలమైన హామీలు, మరియు దారుణమైన వెన్నుపోటు రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశలోకి నెట్టాయి" అని విమర్శించారు. మిగతా..2లో

## ప్రజాస్వామ్యానికి కొత్త దిశను
# ఇచ్చిన రోజు జూన్ 4

- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రత్యేక ప్రకటన
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తోందని వెల్లడి
- తొలి ఏడాదిలోనే 700కు పైగా అభివృద్ధి, సంక్షేమ హామీలు అమలు చేశామని స్పష్టం



అమరావతి : చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని ధీమా జూన్ 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మార్గదర్శకమైన రోజని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ఈ రోజు ప్రజాస్వామ్యానికి కొత్త దిశను చూపిందని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది కేవలం ప్రభుత్వ విజయం మాత్రమే కాదని, ప్రజా సేవ చేయాలనే సంకల్పానికి ప్రజలు ఇచ్చిన బలమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మిగతా..2లో

## రాష్ట్రవ్యాప్తంగా 'వెన్నుపోటు దినం'కు

# భారీ స్పందన వచ్చిందని

ఈ నేపథ్యంలోనే తాము 'వెన్నుపోటు దినం'కు పిలుపునిచ్చామని, దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. "ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, తమ తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు... అబద్ధాలు, మోసాలను చూస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు మౌనంగా ఉండరనే బలమైన సందేశం ఇది" అని జగన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం, మోసపోయిన ప్రజల బాధ, నిరాశ, ప్రతిఘటనలకు అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. "ఈరోజు అణగారిన ప్రజలతో పాటు నిలబడి, ఈ నిజాన్ని వినిపించడానికి భుజం భుజం కలిపి నిలబడిన ప్రతి వైసీపీ నాయకుడికి, కార్యకర్తకు, పౌరుడికి నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని జగన్ పేర్కొన్నారు. న్యాయం, ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, వారి ప్రయోజనాల కోసం తమ పోరాటం మరింత బలపడుతుందని స్పష్టం చేశారు. తమ పోరాటం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా మరింత ఉద్ధృతంగా కొనసాగుతుందని జగన్ తెలిపారు.

## తొక్కిసలాట ఘటనపై

# స్పందించిన సీఎం చంద్రబాబు

ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. మరోవైపు.. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి బౌరింగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కర్ణాటక సీఎం సిద్దరామయ్య పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇక ఈ ఘటనపై డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ స్పందించారు. ఈ ఘటనపై ఆయన ప్రజలను క్షమాపణలు కోరారు. అయితే ఈ విజయోత్సవ ర్యాలీకి భారీగా ప్రజలు హాజరయ్యారన్నారు. వారిపై పోలీసులు ఎటువంటి లాఠీ ఛార్జ్ చేయలేదని స్పష్టం చేశారు. ఇక ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య ఇంత అని ఆయన చెప్పలేనన్నారు. ఎందుకంటే.. క్షతగాత్రులను వైద్యులు చికిత్స అందిస్తున్నారని.. ఈ నేపథ్యంలో వారిని ప్రశ్నలతో వేధించలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ విజయోత్సవ ర్యాలీకి భారీగా పోలీసులను మోహరించామని చెప్పారు. కానీ ఈ తరహా ఘటన చోటు చేసుకోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇక మంగళవారం జరిగిన ర్యాలీ మాత్రం సజావుగానే సాగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం కేవలం 10 నిమిషాల్లోనే ముగిసిపోయేదన్నారు. కానీ లక్షలాది మంది ఈ ర్యాలీకి విచ్చేశారన్నారు. మరోవైపు ఈ తొక్కిసలాట ఘటనపై ప్రతిపక్ష బీజేపీ.. సిద్దరామయ్య ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఈ ర్యాలీకి భారీగా ప్రజలు తరలి వస్తారని తెలిసినా.. అందుకు తగ్గ ఏర్పాట్లు చేయక పోవడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని బీజేపీ నేతలు ఆరోపించారు.

# సైన్యంపై గతంలో చేసిన వ్యాఖ్యలపై విచారణ

ఇదంతా యావత్ దేశం గమనిస్తోంది" అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపడంతో పాటు విమర్శలకు దారితీశాయి. రాహుల్ వ్యాఖ్యలు సైన్యాన్ని అవమానించేలా ఉన్నాయంటూ కొందరు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆయనపై అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. "భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(%ఖ%) ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా మాట్లాడే హక్కు కల్పించింది. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ, వాక్ స్వాతంత్ర్యానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. దేశ సైనికులను కించపరిచే హక్కు ఎవరికీ లేదు" అని న్యాయస్థానం పేర్కొంటూ రాహుల్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

# బెంగళూరు తొక్కిసలాటపై స్పందించిన పవన్ కళ్యాణ్

బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు విజయోత్సవ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా 40 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. విజయోత్సవంలో తొక్కిసలాట జరగటం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. తొక్కిసలాటలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోందన్నారు. ఈ ఘటన చాలా హృదయ విదారకమైనది అని పేర్కొన్నారు. మరణించిన వారిలో పిల్లలు కూడా ఉండటం మరితం బాధిస్తోందని అన్నారు. వేడుకలు చేసుకోవాల్సిన సమయం ఇంత విషాదంగా మారడం చాలా దురదృష్టకరం అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఇదిలా ఉంటే కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మృతుల కుటుంబాలకు క్షమాపణలు చెప్పారు. విధుల్లో 5వేల మంది పోలీసులు ఉన్నారని తెలిపారు. మృతులకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. లక్షలాది మంది అభిమానులు తరలివచ్చారని, పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

## ఎర్రగడ్డ ఘటనపై ప్రభుత్వం సీరియస్..

# ఫుడ్ కాంట్రాక్టర్, ఆర్ఎంవో డాక్టర్ సస్పెండ్

తిన్న తరవాత డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో రోగులకు వాంతులు, విరేచనాలు అయ్యాయి. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం మరియు ఇతర సమస్యలతో తీవ్ర అనారోగ్యానికి గురై మంగళవారం చనిపోయాడు.

## 2027 మార్చి 1నుంచి జనగణన

# - దానితోపాటే కులగణన- కేంద్రం నోటిఫికేషన్

### 2027 మార్చి 1 నుంచి జనగణన- ప్రతికూల వాతావరణం కలిగిన ప్రాంతాల్లో 2026 అక్టోబర్ 1 నుంచే ప్రక్రియ- దీని ఆధారంగానే లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన- దక్షిణాది రాష్ట్రాలకు 26 సీట్లు మైనస్!

జనగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తదుపరి దేశవ్యాప్త జనగణనను 2027 సంవత్సరంలో నిర్వహిస్తామని వెల్లడించింది. ఈసారి జనగణనతో పాటే తొలిసారిగా కులగణన కూడా నిర్వహిస్తామని తెలిపింది. బుధవారం విడుదల చేసిన అధికారిక నోటిఫికేషన్‌లోనూ ఈవిషయాన్ని ప్రస్తావించింది. నోటిఫికేషన్ ప్రకారం, జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. దీనికి సూచన తేదీగా 2027 మార్చి 1ని పరిగణించనున్నారు. అయితే లడఖ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచుతో కప్పబడిన, సమకాలీకరించని ప్రాంతాల్లో ముందుగానే జనాభా గణనను నిర్వహిస్తారు. ఇలాంటి ప్రాంతాల్లో జనగణన నిర్వహణకు సూచన తేదీగా 2026 అక్టోబర్ 1ని నిర్ణయించారు. 2027లో కుల గణనతో పాటు జనగణన నిర్వహించే వివరాలతో 2025 జూన్ 16న అధికారిక గెజిట్‌ను భారత ప్రభుత్వం ప్రచురిస్తుందని తెలుస్తోంది.

ఈసారి జనగణన ఎందుకు ముఖ్యమైంది?

1948 జనాభా లెక్కల చట్టం, 1990 జనాభా లెక్కల నియమాల ప్రకారం ప్రతి పదేళ్లకోసారి జనగణన నిర్వహిస్తుంటారు. 2027లో జనగణనతో పాటే కులగణన నిర్వహిస్తారు. జాతీయ జనాభా లెక్కల ప్రక్రియలో కులాల గణనను భాగంగా చేయడం ఇదే తొలిసారి. కులగణన సమాచారం ఆధారంగా భారత ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను తీసుకోవచ్చని రాజకీయ పార్టీలు, పలు రాష్ట్ర ప్రభుత్వాలు వాదించాయి. ఆ మేరకు ప్రభుత్వ విధానపరమైన ప్రణాళికలను, సంక్షేమ కార్యక్రమాలను రూపొందించొచ్చని సూచించాయి. ఈ నేపథ్యంలో జనగణనతో పాటే కులగణన నిర్వహణకు అంగీకారం తెలుపుతూ కేంద్ర సర్కారు నుంచి ప్రకటన వెలువడింది.

2021లోనూ జనగణనకు ఏర్పాట్లు చేయగా ఏమైందంటే?

మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. 2010లో రూపొందించిన ఇళ్ల జాబితా ప్రకారం 2011 తొలినాళ్లలో జనగణనను నిర్వహించారు. 2011లో జరిగిన జనగణన ప్రకారం మన దేశ జనాభా 121 కోట్లకుపైనే. జనాభా 17.7 శాతం మేర పెరిగిందని అప్పట్లో గుర్తించారు. 2021లోనూ జనగణన నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. 2020 ఏప్రిల్ నుంచి సమాచార సేకరణ ప్రక్రియను ప్రారంభించాలని భావించారు. అయితే కరోనా మహమ్మారి వ్యాప్తి, లాక్‌డౌన్ల నేపథ్యంలో ఆ ప్రక్రియను వాయిదా వేశారు.

లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన

2027లో జనగణన ప్రక్రియ పూర్తయ్యాక ఆ సమాచారం ఆధారంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేసే అవకాశం ఉంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను కొత్త జనసంఖ్యకు అనుగుణంగా అప్‌డేట్ చేస్తారు. దీంతో వివిధ రాష్ట్రాల్లోని లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యలోనూ మార్పు రానుంది. ప్రతి ఎంపీ లేదా ఎమ్మెల్యే దాదాపు ఒకే సంఖ్యలో ప్రజలకు ప్రాతినిధ్యం వహించేలా ఈ మార్పులు జరుగుతాయి. రాజ్యాంగం ప్రకారం ప్రతీ జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. కానీ 1976 నుంచి ఈ ప్రక్రియను ఆపేశారు. దీనికి కారణం అప్పట్లో భారత ప్రభుత్వం జనాభా నియంత్రణను ప్రోత్సహించాలని భావించింది. అధిక జనన రేటు కలిగిన రాష్ట్రాలు ఎక్కువగా ఉత్తరాదిలో ఉన్నాయి. జనాభాను నియంత్రణలో ఉంచిన దక్షిణాది రాష్ట్రాల కంటే ఉత్తరాది రాష్ట్రాలు ఎక్కువ లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను పొందకుండా నిరోధించాలని నాటి కేంద్ర సర్కారు కోరుకుంది.

2026లో తొలగిపోనున్న ఫ్రీజ్‌నియోజకవర్గాల పునర్విభజనపై ఉన్న ఫ్రీజ్ తొలుత 1976 నుంచి 2001 వరకు అమలైంది. 2001లో జనగణన నిర్వహించిన తర్వాత నియోజకవర్గ సరిహద్దులు, ఎస్సీ, ఎస్టీల రిజర్వ్ సీట్ల సంఖ్యను అప్‌డేట్ చేశారు. అంతే తప్ప మొత్తం సీట్ల సంఖ్యను మార్చలేదు. 2001 అనంతరం ఈ ఫ్రీజ్ వ్యవధిని 2026 వరకు పొడిగించారు. 2026లో ఆ ఫ్రీజ్ తొలగిపోనుంది. అందుకే 2027లో జనగణన నిర్వహించి, ఆ వెంటనే నియోజకవర్గాల పునర్విభజన చేసే అవకాశం ఉంది.

లోక్‌సభ సీట్ల సంఖ్య 848కి పెంపు?1971 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభలో 543 సీట్లు ఉన్నాయి.

# ఆర్సీబీ విక్టరీ సంబరాల్లో విషాదం- తొక్కిసలాటలో పదకొండు మంది మృతి!

మొదటి పేజి తరువాయి

### చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట- పదకొండు మంది మృతి!

అమరావతి : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విక్టరీ సంబరాల్లో తీవ్ర విషాదం నెలకొంది. చిన్నస్వామి స్టేడియంలో విక్టరీ సంబరాల నేపథ్యంలో పెద్ద ఎత్తున ఫ్యాన్స్ అక్కడికి చేరుకున్నారు. పాసులు లేని వాళ్లు కూడా రావడం వల్ల క్రౌడ్ పెరిగింది. ఈ క్రమంలో స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పదకొండు మంది మరణించారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. 17 ఏళ్ల తర్వాత ఐపీఎల్?లో ఆర్సీబీ ఛాంపియన్?గా నిలవడం వల్ల ఈ విక్టరీని పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేయాలని ఫ్రాంచైజీ నిర్ణయించింది. ఈ క్రమంలోనే బెంగళూరు నగరంలో బస్ పరేడ్ ఆ తర్వాత చిన్నస్వామి



స్టేడియంలో కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటగాళ్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్?కి ఫ్రీ పాసులు అందించనున్నట్లు మేనేజ్?మెంట్ సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ క్రమంలోనే పాసులు లేని అభిమానులు కూడా భారీ ఎత్తున స్టేడియానికి తరలి వచ్చారు. భద్రతా బలగాలు ఉన్నప్పటికీ క్రౌడ్ ఎక్కువవ్వడం వల్ల పరిస్థితి కంట్రోల్ తప్పింది. గేట్ నెం18 వద్ద తొక్కిసలాట జరిగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అయినప్పటికీ ఈ ఘటనలో పదకొండు మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరోవైపు ఈ ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. తొక్కిసలాట ఘటనపై అభిమానులకు ఆయన క్షమాపణలు తెలిపారు. భారీ స్థాయిలో అభిమానులు రావడం వల్లే ఈ ఘటన జరిగిందని అన్నారు. ఈ పరిస్థితితో తీవ్ర ఆగ్రహానికి గురైన అభిమానులు స్టేడియం బయట ఓ కారు అద్దాలు ధ్వంసం చేశారు. బీసీసీఐ రియాక్షన్ ఈ తొక్కిసలాటపై విచారం వ్యక్తం చేసింది. విజయోత్సవానికి మరింత మెరుగైన రీతిలో ప్రణాళికలు చేయాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేసింది. క్రికెటర్లను చూసేందుకు అభిమానులు పోటీపడతారనే విషయం అందరికీ తెలుసునని విజయోత్సవం నిర్వాహకులు ముందుజాగ్రత్త చర్యలు, అభిమానుల భద్రతకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాల్సిందని కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. కానీ ఏర్పాట్లలో లోపాలు ఉన్నట్లు కనిపిస్తోందని వివరించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఈ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

మంత్రి కె. పార్థసారథి విలేకర్ల సమావేశంలో వివరించారు. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం, చిత్తూరు జిల్లాలోని కుప్పంలో ఎన్టీఆర్ సుజల కింద నీటి శుద్ధి చేసే ప్లాంట్‌లకు వయబులిటీ ఫండ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఆ క్రమంలో ఉద్దానంకు రూ. 5.75 కోట్లు, కుప్పంకు రూ. 8.22 కోట్లు కేటాయించనున్నారు. ఉద్దానం, కుప్పంలో ప్రజలకు రూ. 2 కే 20 లీటర్లు తాగునీరు సరఫరా చేయాలని నిర్ణయం తీసుకుంది. వన్ టైం సెటిల్‌మెంట్ కింద వయబిలిటీ ఫండ్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. 2025, ఫిబ్రవరి 1వ తేదీ నాటికి యావ జీవ శిక్ష పడిన 17మంది ఖైదీలకు క్షమాబిక్ష పెట్టి విడుదల చేయాలని నిర్ణయించింది. సత్ప్రవర్తన కల్గినందున 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాబిక్ష ప్రసాదించాలని నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనల ప్రకారం ఖైదీల విడుదలపై నిర్ణయం తీసుకుంది.ఏపీఎస్పీలో 248 మంది కానిస్టేబుళ్లకు, హెడ్ కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పిస్తూ నిర్ణయించింది.వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చుతూ మంత్రివర్గం ఆమోదించింది.

ఫ్యాక్టరీల్లో మహిళా ఉద్యోగులకు ఇకపై రాత్రి పూట కూడా విధులు నిర్వహించేందుకు పూర్తి రక్షణతో చట్ట సవరణలు చేసింది. కార్మిక చట్టాలు సరళంగా ఉంటే పెట్టుబడులు కూడా అధికంగా



వస్తాయని మంత్రి మండలి అభిప్రాయపడింది. ఫ్యాక్టరీల్లో పని చేసే మహిళలకు ప్రస్తుతం ఒవర్ టైం 50 లేదా 75 గంటలు మాత్రమే పని చేసే అవకాశం ఉండేది. ఇకపై మహిళలు క్వాటర్‌లో 144 గంటలు ఒవర్ టైం చేసేందుకు నిబంధనలు మార్చుతూ చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ప్రోత్సహించడం కోసం నిబంధనలను సైతం సవరించామని స్పష్టం చేసింది. విశాఖపట్నంలోని హరిత హోటల్‌లో యాత్రీ నివాస్‌ను అధునీకరించేందుకు పర్యాటక రంగం చేసిన ప్రతిపాదనకు రూ. 13 కోట్ల 50 లక్షల ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలోని హరిత హోటల్ ఆధునీకరణకు టూరిజం శాఖ ఇచ్చిన ప్రతిపాదనలకు సైతం ఆమోదించింది. గత ప్రభుత్వం హరిత హోటల్ అభివృద్ధి పనులకు రూ. 4.5 కోట్లుగా నిర్ణయించి అంచనాలను రూ. 13.5 కోట్లకు పెంచింది. దీంతో హరిత హోటల్ అభివృద్ధి కోసం రూ. 13.50 కోట్ల నిధుల విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధానిలో క్వాంటం కంప్యూటర్, కృత్రిమ మేధ సంస్థల ఏర్పాటునకు మంత్రి మండలి ఆమోదించింది. క్వాంటం కంప్యూటర్, ఏఐ సంస్థల ఏర్పాటునకు అమరావతిలో 50 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్వాంటం కంప్యూటింగ్, ఏఐలో రాబోయే 5 నుంచి 10 ఏళ్లలో ఏపీ నెంబర్ వన్ స్థానానికి చేరడమే లక్ష్యమని కేబినెట్ స్పష్టం చేసింది. క్వాంటం కంప్యూటింగ్, ఏఐ సంస్థల్లో స్కూళ్ల నుంచి యూనివర్సిటీ వరకు విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన విశాఖలో 5 లక్షల మందితో యోగా డే నిర్వహించాలని నిర్ణయం. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అత్యధిక మందితో యోగా చేయించి గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పాలని నిర్ణయం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటునకు మంత్రి వర్గం ఆమోదం. ఎంఎస్ఎంఈ పార్కుల్లో మౌలిక సదుపాయాల కోసం అవసరమైన బడ్జెట్ విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఏడాదిలో 25 ఈ- కేబినెట్లు నిర్వహించినందుకు సీఎం చంద్రబాబుకు కేబినెట్ అభినందనలు తెలిపింది. అలాగే ఈ ఏడాది పాలనలో అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు కేబినెట్ అభినందించింది.

# ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు జూన్ 4: అచ్చెన్నాయుడు

మొదటి పేజి తరువాయి

తొలి ఏడాదిలోనే అసాధారణ కృషి చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. "రాష్ట్రంలో ఏ శాఖను పరిశీలించినా అప్పులు, అర్జీలే దర్శనమిచ్చే దుస్థితి నుంచి బాధ్యతలు స్వీకరించిన మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ప్రతిష్ఠ, అనుభవం, కఠోర శ్రమతో మొదటి సంవత్సరంలోనే 700కు పైగా అభివృద్ధి, సంక్షేమ హామీలను అమలు చేసింది" అని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపట్టిన పలు కీలక కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. "తొలి నెలలోనే రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచాం. పేదవారి ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. రికార్డు స్థాయిలో 54 లక్షల టన్నుల ధాన్యం సేకరించి, రైతులకు 24 గంటల్లోనే డబ్బులు చెల్లించాం" అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అంతేకాకుండా, 20 వేల కిలోమీటర్ల రోడ్లను గుంతలు లేకుండా మరమ్మతులు చేశామని, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునఃప్రారంభించామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చామని



అన్నారు. మత్స్యకార భరోసా కింద వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచామని, సేద్యానికి ఉచిత విద్యుత్, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్‌ను, 80 శాతం రాయితీతో రైతులకు విత్తనాలను పంపిణీ చేశామని గుర్తుచేశారు. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, తద్వారా 6 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని చెప్పారు. "ఇలా ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు సాగుతోంది" అని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రభుత్వ పనితీరు వల్ల నేడు పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొందని, గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, రాత్రి వేళల్లో మహిళలు క్షేమంగా ఇళ్లకు చేరుకుంటున్నారని, యువత మాదకద్రవ్యాలకు దూరమయ్యారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. పాలనలో వినూత్నంగా 'మిత్ర-వాట్సాప్ గవర్నెన్స్', డ్రోన్ల వినియోగం వంటి సంస్కరణలు తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఈ విజయాలన్నీ ప్రజల భాగస్వామ్యం వల్లే సాధ్యమయ్యాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "మీ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తుంది. రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై తెలుగువారి కీర్తిని మరోసారి ప్రపంచానికి పరిచయం చేద్దాం" అని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# వెన్నుపోటు దినం నిర్వహించిన వైసీపీ

మొదటి పేజి తరువాయి

అంటూ ఏపీ కాంగ్రెస్ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ఇవాళ వైసీపీ వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడంపై షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. వైసీపీ నిర్వహించే 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి ఎలాంటి అర్థం లేదని, రక్త సంబంధాన్ని అడ్డుపెట్టుకొని అవసరాలకు, పాదయాత్రలకు వాడుకొని వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఎవరిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆమె పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి చురకలంటించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంటే, వాటిపై విపక్ష నేతగా పోరాడాల్సిన జగన్ పూర్తిగా విఫలమయ్యారని షర్మిల విమర్శించారు. "ఏడాది కాలంగా చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడుస్తుంటే, మళ్లీ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, పథకాలు అమలు చేయకుండా కాకమ్మ కథలు చెబుతుంటే, ప్రజల పక్షాన ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా, కూటమి హామీలపై గళం విప్పకుండా ఇంట్లో ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రతిపక్ష హోదా కోసం మారాం చేయడం కూడా వెన్నుపోటే" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. లిక్కర్ స్కాంకు మీరే ఆద్యులని కూటమి దర్యాప్తు చేస్తుంటే, ఆన్‌లైన్‌లో కాకుండా నగదు రూపంలో జరిగిన మద్యం అమ్మకాలపై అసెంబ్లీ సాక్షిగా విచారణకు సిద్ధమని చెప్పే దమ్ము లేకుండా నిరసనలు చేయడం "దొంగే... దొంగ దొంగ అని అరిచినట్లుంది" అని షర్మిల తప సోదరుడు జగన్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఇక, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను 'ఆంధ్రప్రదేశ్ ప్రజా వంచన దినం'గా షర్మిల అభివర్ణించారు. మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన రోజు ఇది అని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. "పునర్ నిర్మాణం పేరుతో సంవత్సరం పాటు కాలయాపన చేసి, రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామంటూ ప్రజల చెవుల్లో కాలీఫ్లవర్లు పెట్టారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా గాలికి వదిలేశారు. అప్పుల సాకు చూపి అభివృద్ధి కార్యక్రమాలను అటకెక్కించి, నిధులు లేవంటూ ప్రజా సంక్షేమానికి మంగళం పాడారు" అని షర్మిల విమర్శించారు. కరెంటు బిల్లుల మోత మోగిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీల ప్రస్తావనే లేదని, ప్రత్యేక హోదా గురించి కేంద్రాన్ని అడిగే ధైర్యం కూడా చంద్రబాబుకు కొరవడిందని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుంటే నోరు మెదపడం లేదని, విశాఖ ఉక్కును కాపాడతామని హామీ ఇచ్చి, 4 వేల మంది కార్మికులను రోడ్డున పడేశారని ఆరోపించారు. వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపి ముస్లింలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్లపై అదిరిపోయే అప్డేట్

మొదటి పేజి తరువాయి

ఖమ్మం జిల్లా: ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. ఇవాళ(బుధవారం) ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డుల్లో జమచేశామని ప్రకటించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మండిపడ్డారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటుంబ సభ్యులు కట్టుకున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పెట్టె ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 05-06 - 2025

# హెడ్ కానిస్టేబుల్ వెంకన్నకు ఘనంగా వీడ్కోలు పలికిన పోలీసులు



**జగద్గిరిగుట్ట, తెలంగాణ సేన న్యూస్:** హెడ్ కానిస్టేబుల్ బి వెంకన్న స్వచ్ఛంద పదవి విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికిన పోలీసులు. వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ బి వెంకన్న స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయడంతో బుధవారం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరసింహ మాట్లాడుతూ వెంకన్న ఇక్కడ పనిచేసినంతకాలం మంచి క్రమశిక్షణతో కలిసిమెలిసి పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు ఎర్ర సత్యం, మహేందర్ రెడ్డి, రాజేష్, అప్పారావు, శిక్షణ సబ్ ఇన్‌స్పెక్టర్లు శివాని, వినయ్ కుమార్, ఏఎస్ఐ వెంకటరమణ, స్టేషన్ సిబ్బంది సారా నరసింహ, అందే సత్యనారాయణ, దాసు, జావీద్, జాన్, స్నేహ, శివాజీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ పమేల సత్పతి...




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 04 :** రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి(District Collector Pamela Satpathy) అధికారులను ఆదేశించారు. కరీంనగర్ జిల్లా హుజరాబాద్ మండలంలోని కలుగులగిద్దే గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం నిర్వహించిన భూభారతి, నూతన రెవెన్యూ చట్టం, గ్రామ రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించదుందని అన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్యం చేసుకోవాలని కోరారు. వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు అక్కగా రికార్డు నమోదు చేయాలని సూచించారు. తహసిల్దార్ సాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ కనకయ్యను ఆదేశించారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు ఈ రెవెన్యూ సదాకు హాజరై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. గ్రామంలో ప్రజలు దరఖాస్తులు ఇచ్చేందుకు రాగా వారిని నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు స్వీకరించ దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్ బాబు, తాసిల్దార్ కనకయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మనపల్లిలో దశాబ్దాల కలను నెరవేర్చిన యువనేత వొడితల ప్రణవ్ బాబు

## స్మశాన వాటిక నిర్మాణానికి స్వంత ఖర్చుతో శ్రీకారం

## గ్రామస్థుల నుంచి అభినందనలు







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 04 :** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు తుమ్మనపల్లి గ్రామ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చారు. గ్రామంలో చాలా కాలంగా స్మశాన వాటిక లేకపోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రణవ్ బాబు స్వయంగా రంగంలోకి దిగారు. తాజాగా గ్రామస్థులు అందించిన వినతిపత్రం ఆధారంగా తుమ్మనపల్లికి వచ్చిన ప్రణవ్ బాబు స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం, ఆలస్యం లేకుండా స్మశాన వాటిక నిర్మాణానికి స్వంత ఖర్చుతో పనులకు శ్రీకారం చుట్టారు. ప్రణవ్ బాబు తీసుకున్న ఈ సమర్థ నిర్ణయానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదు. కానీ ప్రణవ్ బాబు మాట ఇచ్చి వెంటనే పనులు ప్రారంభించడం చూసి గౌరవంగా అనిపిస్తోంది. ఇలాంటి నాయకుడు మాకు ఇప్పటివరకు కనిపించలేదు అంటూ వారు ప్రశంసలు కురిపించారు. గ్రామ అభివృద్ధికి ప్రణవ్ బాబు చేసిన ఈ కృషి స్థానికంగా మంచి ఆదరణ పొందుతోంది. ప్రజల మద్దతుతో ముందుకెళ్తున్న యువనేతగా ప్రణవ్ బాబు మరోసారి నిరూపించుకున్నారు.

# పదేళ్లకు సొంత ఇంటి కల నెరవేరిన వేళ

## - కాంగ్రెస్ నేత ప్రణవ్ కు ప్రణవిల్లిన ప్రజలు





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 04 :** స్వంత ఇంటికి గత 10 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నేత వోడితల ప్రణవ్ తో ఎట్టకేలకు సొంత ఇంటి కళ నిజం కావడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే.! వీణవంక మండలం చల్లూరు గ్రామ పరిదిలో ఎంతోమంది సొంత ఇల్లు లేక అనేక అవస్థలు పడుతున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదలను గుర్తించి వారి సొంత ఇంటి కలను నెరవేర్చింది. బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విడుదల ప్రణవ్ 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి ఇల్లు కట్టుకునేందుకు ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టడం జరిగింది. 10 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ఆ నిరుపేదల సొంత గూడు కళ నిజమైన వేళ సంతోషంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రణవ్ బాబుకు హారతి ఇచ్చి స్వాగతం పలికి శాలువా కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# లంబాడీ బస్తీలో ఉచిత వైద్య శిబిరం




**బాగ్ లింగంపల్లి, జూన్ 4 :** స్వాంతన చారిటబుల్ ట్రస్ట్, గద్దె రామోజీ ఫౌండేషన్, కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్-బి, లంబాడీబస్తీ కమ్యూనిటీ హాలులో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి వచ్చిన జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ డాక్టర్ లు 132 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. ఈ సందర్భంగా స్వాంతన చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు వీ.కే. శబరి మాట్లాడుతూ పేద ప్రజలు నివసించే ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ శిబిరంలో నెహ్రూనగర్ అధ్యక్షుడు కే.రమేష్, ఐద్వా నగర అధ్యక్షురాలు ఎ. పద్మ, హెచ్. సిఎఫ్ నాయకులు వీరయ్య, సైదులు, శ్రీనివాస్ రావు, కిమ్స్ ఫౌండేషన్ క్యాంపు కోఆర్డినేటర్ జే. విక్రమ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్, లావణ్య పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం జంగవానిగూడెం గ్రామపంచాయతీ నందు గత మూడు నెలలుగా చెత్తతో నిండి ఉన్న మైదాన ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న ట్రాక్టర్ పంచాయతీ పరిధి అందు రోజు వారి రీత్యా పనులు ఉన్నప్పటికీ ముఖం చాటేసిన అధికారులు ఎక్కడ పడేసిన గొంగడిలా అక్కడే అన్నట్లు మూడు నెలలుగా గ్రామ పంచాయతీ సంబంధించిన వాహనాన్ని వినియోగ ఇంచుకోకపోవడం పట్ల ప్రజలు సిబ్బంది అధికారుల విధానాన్ని అభిసంసించారు. గత మూడు నెలల వ్యవధిలో వడగండ్ల వర్షంతో పాటు పలుమార్లు వర్షం పడి తుప్పు పట్టే పరిస్థితిలో వాహనాలు గ్రామపంచాయతీ కి ప్రజాప్రతినిధులు లేకపోవడంతో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న గ్రామ కార్యదర్శి రానున్న రోజుల్లో ఎన్నికల తదానంతరం ఈ వాహనాలు ఏ మేరకు పనిచేస్తాయో ఆలోచించండి? ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల కోసం ప్రభుత్వ పరంగా నిధులు కేటాయించి ఖరీదైన వాహనాలు ఏర్పాట్లు చేస్తే వీరి తీరు ఇలా అని ప్రజలు వాపోయారు ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మానవీయ కోణంలో వైద్యులు రోగులకు సేవలు అందించాలి..

## ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి..

## జిల్లా కలెక్టర్ పమేల సత్పతి..



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 04 :** మానవియా కోణంలో వైద్యులు రోగులకు సేవలు అందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి(District Collector Pamela Satpathy) అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ ని బుధవారం సందర్శించినారు. ఈ సందర్భంగా ఆస్పత్రుల నెలవారి ఓపి రిజిస్టర్ పరిశీలించారు. డయాలసిస్ కేంద్రం, ఐసీయూ, వార్డులు, నవజాత శిశువుల వార్డు సందర్శించి పిల్లలకు వచ్చిన సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్లో నార్మల్ డెలివరీ అధిక సంఖ్యలో చేసేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు. రేడియాలజిస్ట్, డెంటిస్ట్, లేబర్ రూమ్ వార్డుల పరిశీలించి గర్భిణీ లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ప్రైవేటు మెడికల్ షాప్ లలో వేల రూపాయలు ఖర్చుతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. బిపి షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వచ్చే రోగులకి ప్రజలకి అవగాహన కల్పించి ఉచిత మందులు అందజేయాలన్నారు. ఆరోగ్యమహిళ క్యాంపును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మెప్మా ఐకెపి సిబ్బంది ద్వారా ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్ష పట్ల మహిళలకు అవగాహన కల్పించి క్యాంపును సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. ఈ క్యాంపు ద్వారా సుమారు 50 వేల రూపాయల ఖరీదు చేసే 47 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయం మహిళాలోకి తీసుకెళ్లాలని తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ,షుగర్, థైరాడ్ వంటి మందులను అందించాలని సూచించారు. 108 సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అవసరమైన సౌకర్యాలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో అడిషనల్ కలెక్టర్ ప్రబులు దేశరాయి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సమావేశంలో డిసిహెచ్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపర్డెంట్ నారాయణరెడ్డి, ఆర్ ఎం ఓ రమేష్, జమ్మికుంట సూపర్డెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ డిహెచ్ఓ చందు, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ముస్తాబవుతున్న తిరుమలపురం

## జూన్ 6 న తుర్కపల్లి మండలం తిరుమలపురంలో సి ఎం బహిరంగ సభ

## భారీ ఎత్తున జన సమీకరణకు పార్టీ వర్గాల నిమగ్నం

## పటిష్టమైన పోలీస్ బందోబస్తు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు






**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 4 :** త్రాగు సాగు నీరు లేక దశాబ్దాలుగా అన్ని రంగాలలో వెనుకబడిన ఆలేరు నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పార్టీ వర్గాలలో జోష్ నింపుతున్న , ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు అని అసంతృప్తి గళం వినిపిస్తుంది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం సుమారు, రూ .1500 కోట్ల తో పనులు చేపట్టేందుకు శంకుస్థాపన చేయనున్నారు. అధికారంలోకి రాక ముందుకు ఇచ్చిన హామీలు అన్ని రంగాల వర్గాలలో ఎన్నో ఆశ రేకెత్తించిన, ప్రస్తుతం అన్ని అసంతృప్తి నిరుత్సాహంతో ఉన్నట్లు పలువురి లో అభిప్రాయాలు వ్యక్తమౌతుంది. ఆలేరు ప్రాంతం రాజకీయ చైతన్యం ఉన్నప్పటికీ నిరుద్యోగం, పేదరికం దారిద్ర్యం, విలయ తాండవం చేస్తుంది. ఏడు దశాబ్దాల స్వతంత్ర కాలంలో అనుభవిస్తున్న తీరు అన్ని రంగాలలో వెనుకబాటు తనం ప్రధానం. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మిగతా ప్రాంతాలకు పోల్చుకుంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని రకాలుగా అన్యాయం జరుగుతుంది అంటున్నారు. వెనుక బాటు తనం స్పష్టం అవుతుందని మేధావులు అభిప్రాయం. మరోవైపు జిల్లాలోని సొంత పార్టీలో అసంతృప్తి ,ఆశ నిరాశల మధ్యన కొట్టు మాట్లాడుతున్న నాయకులు ఉన్నారు అనేది తెలుస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరమున్నర తర్వాత సీఎం పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకోనుంది . కాంగ్రెస్ పార్టీ విధానం బయటకు బహిర్గతం కాకపోయినా,అంతర్గతంగా అసంతృప్తి సెగలు కక్కుతున్నాయి. పార్టీని అంటిపెట్టుకొని దశాబ్దాలుగా కష్టపడిన వారికి న్యాయం జరగటం లేదు అనేది ప్రధానంగా వినిపిస్తున్న ప్రచారం. పార్టీ కోసం పనిచేస్తున్న వారికి ముఖ్యమంత్రి నుంచి రానున్న సందేశాన్ని పార్టీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దశాబ్ద కాలం తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చిన ,ఇప్పటి వరకు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించ లేకపోయారని ఆవేదన వ్యక్తం అవుతున్నాయి, అత్యధికంగా పార్టీని నమ్ముకున్న శ్రేణులకు న్యాయం జరగటం లేదు అని ఒక వాదన .ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ప్రాధాన్యత దక్కించుకునేందుకు సీఎం దృష్టికి తీసుకు వచ్చేందుకు కొంత ప్రయత్నాలు అంతర్గతంగా చేస్తున్నప్పటికీ ఫలితాలు ఎలా ఉంటాయో అనేది ఒక వాదన . మరో అంశం ఏమిటంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఈ ప్రాంతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించడం గతంలోకి ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉంటాయని రాజకీయ పరిశీలకుల అంచనా. ఏది ఏమైనప్పటికీ మీటింగ్ విజయవంతమైన స్థానికంగా తమ డిమాండ్ ల సాధన కోసం ఎదురు చూస్తున్నటు సంఘాలు సంస్థ లు ఇతర త్రములు వంటివి ఉన్నప్పటికీ తెలంగాణ ఉద్యమ పోరాట సమితి నాయకులు వివిధ ఉద్యోగ సంఘాల , రాజకీయ నిరుద్యోగ నాయకుల నుంచి కావచ్చు మొత్తం మీద కొంత వ్యతిరేకత ప్రభావం కనపడిన ఏదేమైనప్పటికీ వీరందరూ కూడా ముఖ్యమంత్రిని ఆశించే క్రమంలో ఒక అంశంలో ఉన్నారు .ముఖ్యంగా ప్రాంతంలో చిరకాలంగా తమ డిమాండ్ల సాధన కోసం అధికారం హంగామా స్థానిక నాయకత్వం పైపై మెరుగులు ప్రజలలో మాత్రం అసమ్మతి అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి అని ప్రధానంగా అన్ని పార్టీల లాగానే కాంగ్రెస్ లో కూడా పార్టీ అనుకూల వ్యక్తులకు మాత్రమే పనులు జరుగుతున్నాయి అనేది ఒక చర్చ. సమ సమాజం అన్ని రంగాల వర్గాల అభ్యున్నతి ప్రజా శ్రేయస్సు కోరిన పార్టీ కోసం ఎదురు చూసినప్పటికీ ఫలితాల విషయంలో తిరోగమనంగా ఉన్నాయి అంటున్నారు ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఆలేరు యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని రకాలు పార్టీని పటిష్టంగా అందరి ఆకట్టుకోవడంలో విఫలం అవుతున్నట్లు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది అంటున్నారు.మరోవైపు ఉమ్మడి జిల్లాలో మీరు మోసిన మంత్రులు ఉండటం అక్కడ అభివృద్ధి సంక్షేమాలు దక్కుతున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా విషయంలో ఆశించిన మేరకు పొందలేక పోతున్నామనే వాదన. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణానికి అన్ని రకాలుగా నష్టం జరుగుతుందని మేధావుల ఇంతసేపు వారికి జేజేలు కొట్టడమే తప్ప స్థానిక నాయకత్వానికి ఒరిగింది ఏమీ లేదు అంటున్నారు. మరో రకంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు కీలకమైన మంత్రి పదవి ఇస్తేనే సమన్యాయం జరుగుతుంది అనేది ఒక వాదన ఏది ఏమైనప్పటికీ జిల్లా పై వివక్షత అవుతుంది అంటున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు .ముఖ్యమంత్రి పర్యటనకు ప్రధానంగా గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన జిల్లాలో వేరే హౌస్ గోదాములు ఆర్ అండ్ బి రోడ్లు హాలో భవనాలు అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమం శంకుస్థాపనలే కాదు ప్రారంభోత్సవంలో ముఖ్యం అంటున్నారు

# జోగుళాంబ గద్వాల జిల్లాలోని పెద్ద ధన్వాడ ఇదనాల కంపెనీ నీ రద్దు చేయాలి

## కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాల వ్యవసాయ ఉత్పత్తులను రానివ్వకుండా కట్టడి చేసి, మన దేశ వ్యవసాయ ఉత్పత్తులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి.

## రైతు భరోసాను రైతు ఖాతాలోకి వెంటనే వేయాలి.

## తెలంగాణ రైతాంగ సమితి




జోగులాంబ గద్వాల, తెలంగాణ సేన : జోగులాంబ గద్వాల జిల్లాలోని టిజెయస్ ఆఫీస్ లో ప్రెస్ మీట్ జరిగింది. విలేకర్ల సమావేశం లో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా లోని పెద్దదన్వాడ గ్రామంలో ఇత్తనాల కంపెనీ పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నవి ఆకంపెనీ ఏర్పాటు వల్ల చుట్టూ 10 గ్రామాల్లో ఉన్న సన్న చిన్న, కారు రైతుల భూములు పోతున్నాయి భూములు పోతే వారికి బ్రతుకు లేదు వివిధ గ్రామాల్లో ఈ కంపనీ వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడి పంటలు దెబ్బతింటాయి రక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని కనుక కనుక జోగులాంబ గద్వాల జిల్లాలోని పెద్దధన్ వాడ ఇత్తనాల కంపెనీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం పంటల ధరలను అరకొరగా పెంచి చేతులు దులిపేస్తుంది స్వామి నాథన్ సిఫారసులను అమలు చేయాలని, ఇతర దేశాలలోనీ ఆయిల్ను మనదేశంలో అమ్ముకోవడానికి 10శాతం పన్నులు తగ్గించింది ప్రపంచ దేశాల వ్యవసాయ ఉత్పత్తులనుఅమ్ముకోవడానికి మన దేశం పర్మిషన్ ఇచ్చింది దీని కారణంగా మన దేశంలో ఉన్న ఫామ్ ఆయిల్ ధరలు పడిపోయే ప్రమాదం ఉన్నది. ఒకవైపు 90% సబ్సిడీలు నుంచి ఇచ్చి పామాయిల్ తోటలను వేయడానికి లక్షలాది ఎకరాలలో ఆయిల్పామ్ తోటలు సాగు చేయడానికి ప్రభుత్వము ప్రోత్సహించింది. కాని కేంద్ర ప్రభుత్వం మన దేశ రైతాంగం నష్ట పోతుంటే మన ప్రభుత్వాలు చూస్తూ ఊరుకుంటున్నవి ఇదే కాకుండా ఇతర దేశాలలోనీ పాలు, గుడ్లు, చికెను, చేపలు తదితర వాటిని అమ్ముకోవడానికి మన దేశం పర్మిషన్ ఇచ్చింది ఈ కారణంగా ఇక్కడ ఉన్న చేపలు, డైరీ తదితర వాటి వ్యవసాయ ఉత్పత్తులకు తీవ్రంగా నష్టం జరిగే ప్రమాదం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం వెంటనే మన దేశ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. ఇతర దేశాలలో నుండి మన దేశంలో పామాయిల్ మిగతా వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇచ్చిన పర్మిషన్లను తక్షణమే రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. ఖరీఫ్ సీజన్ ప్రారంభ మౌతున్నది. గతంలో కంటే ఏటేటా రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. కౌలు రైతులు రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా ఉన్నారు వీరికి అందరి రైతుల సమస్యలతో పాటు భూమి కౌలు రైతులకు అధికంగా మీద పడుతుంది.రైతులకు పెట్టుబడి సహాయం లేక రైతు భరోసా కొరకు రైతులు ఎదురుచూస్తున్నారు జూన్ నెల ప్రారంభమయ్యింది.కానీ రైతు భరోసా కు సంబంధించిన మాటనే ప్రభుత్వం మాట్లాడడం లేదు. రైతులు దుక్కులు దున్ని సదును చేసుకోవడానికి రైతుల చేతుల్లో ఒక్క రూపాయి లేదు బ్యాంకులలో పంట రుణాలు సకాలంలో తీసుకుందామంటే బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు పెట్టుబడి ఖర్చుల కొరకు వ్యాపారస్తులతో అధిక వడ్డీలకు పెట్టుబడి తీసుకొచ్చి పంటలు సాగు చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు. ప్రభుత్వం వరి, పత్తి తదితర అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయవలసి ఉన్నది.కానీ ఒకవైపు వివిధ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేస్తున్నారు. రైతు భరోసా నిధులు ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లోకి విడుదల చేయాలి. నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసి, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని కఠినంగా శిక్షించాలి. కౌలు రైతులను గుర్తించి పెట్టుబడి సహాయాన్ని అందించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్,రాజన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం పంటల ధరలను అరకొరగా పెంచి చేతులు దులిపేస్తుంది స్వామి నాథన్ సిఫారసులను అమలు చేయాలని, ఇతర దేశాలలోనీ ఆయిల్ను మనదేశంలో అమ్ము కోవడానికి 10శాతం పన్నులు తగ్గించింది

ప్రపంచ దేశాల వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి మన దేశం పర్మిషన్ ఇచ్చింది దీని కారణంగా మన దేశంలో ఉన్న ఫామ్ ఆయిల్ ధరలు పడిపోయే ప్రమాదం ఉన్నది. ఒకవైపు 90% సబ్సిడీలు నుంచి ఇచ్చి పామాయిల్ తోటలను వేయడానికి లక్షలాది ఎకరాలలో ఆయిల్పామ్ తోటలు సాగు చేయడానికి ప్రభుత్వము ప్రోత్సహించింది. కాని కేంద్ర ప్రభుత్వం మన దేశ రైతాంగం నష్ట పోతుంటే మన ప్రభుత్వాలు చూస్తూ ఊరుకుంటున్నవి ఇదే కాకుండా ఇతర దేశాలలోనీ పాలు, గుడ్లు, చికెను, చేపలు తదితర వాటిని అమ్ముకోవడానికి మన దేశం పర్మిషన్ ఇచ్చింది ఈ కారణంగా ఇక్కడ ఉన్న చేపలు, డైరీ తదితర వాటి వ్యవసాయ ఉత్పత్తులకు తీవ్రంగా నష్టం జరిగే ప్రమాదం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం వెంటనే మన దేశ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. ఇతర దేశాలలో నుండి మన దేశంలో పామాయిల్ మిగతా వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇచ్చిన పర్మిషన్లను తక్షణమే రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. ఇథనాల కంపెనీ జోగుళాంబ గద్వాల జిల్లాలోని పెద్దధన్ వాడలో కంపెనీకి సంబంధించిన పనులు ప్రారంభం అయిన సందర్భంగా అక్కడ ఉన్న నిర్వాసిక రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు ఈ కంపెనీ వల్ల సన్న, చిన్న కారు రైతుల భూములు పోతున్నాయి అదే రకంగా కాలుష్యం వల్ల అన్ని రకాలుగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి కాబట్టి వెంటనే పెద్దదన్ వాడ విత్తనాల కంపెనీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఖరీఫ్ సీజన్ ప్రారంభ మౌతున్నది. గతంలో కంటే ఏటేటా రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. కౌలు రైతులు రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా ఉన్నారు వీరికి అందరి రైతుల సమస్యలతో పాటు భూమి కౌలు రైతులకు అధికంగా మీద పడుతుంది. రైతులకు పెట్టుబడి సహాయం లేక రైతు భరోసా కొరకు రైతులు ఎదురుచూస్తున్నారు

జూన్ నెల ప్రారంభమయ్యింది.కానీ రైతు భరోసా కు సంబంధించిన మాటనే ప్రభుత్వం మాట్లాడడం లేదు. రైతులు దుక్కులు దున్ని సదును చేసుకోవడానికి రైతుల చేతుల్లో ఒక్క రూపాయి లేదు బ్యాంకులలో పంట రుణాలు సకాలంలో తీసుకుందామంటే బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు పెట్టుబడి ఖర్చుల కొరకు వ్యాపారస్తులతో అధిక వడ్డీలకు పెట్టుబడి తీసుకొచ్చి పంటలు సాగు చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు. ప్రభుత్వం వరి, పత్తి తదితర అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయవలసి ఉన్నది.కానీ ఒకవైపు వివిధ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేస్తున్నారు. రైతు భరోసా నిధులు ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లోకి విడుదల చేయాలి. నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసి, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని కఠినంగా శిక్షించాలి. కౌలు రైతులను గుర్తించి పెట్టుబడి సహాయాన్ని అందించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్,రాజన్న, రామకృష్ణ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రాంత రైతుల దశాబ్దాల కల సాకారం

**రూ.1500 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**తుర్కపల్లి మండలం తిరుమలపురం లో సభకు సుమారు 70 వేల జనాభా అంచనా**

**ముఖ్యమంత్రి సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కదలి రావాలి**

**మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల, కుంభం**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 4.** : ఆలేరు నియోజకవర్గ రైతుల దశాబ్దాల కల సహకారం కానుందని ,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు వెల్లడించారు. బుధవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్ల పర్యవేక్షణ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గానికి సుమారు రూ.1500 కోట్ల నిధులతో పలు అభివృద్ధి శంకుస్థాపన పనులకు రానున్న ముఖ్యమంత్రి కి జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున పార్టీలోని వివిధ శ్రేణుల నుంచి జనం కదిలి వచ్చి స్వాగతం పలికాలని పిలుపునిచ్చారు. తుర్కపల్లి మండలం తిరుమలపురం సభకు సుమారు 70 వేల వరకు సభకు జనం హాజరుకానున్నట్లు అంచనా వివరాలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి శాశ్వతమైన పనులతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపిన సందర్భంలో భాగంగా ఆలేరు నియోజకవర్గం రూ.1500 కోట్ల తో అభివృద్ధి పనులకు జూన్ 6న శంకుస్థాపన చేయనున్నారని బీర్ల తెలిపారు.ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేతో మాట్లాడి శాశ్వతంగా నిలిచిపోయే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వివరించినట్లు అన్నారు. 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గంధ మల్ల ప్రాజెక్టుకు రూ 700 కోట్లతో శంకుస్థాపన చేయన్నారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు భావన నిర్మాణానికి రూ.200 కోట్లతో ,యాదాద్రి మెడికల్ కాలేజీకి నిర్మాణం కోసం 183 కోట్లతో యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం 100 కోట్లతో సిఆర్ఆర్ ఎమ్మార్ ఆర్ అండ్ బి రోడ్ల కోసం 80 కోట్లు వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. యాదగిరిగుట్ట వేద పాఠశాల నిర్మాణానికి రూ.46 కోట్లు వేర్ హౌస్ గోదాముల కు .రూ .20 కోట్లు హై లెవెల్ బ్రిడ్జి కోసం రూ .15 కోట్లు కేటాయిస్తున్నారని మోటకొండూరు మండల కేంద్రానికి ఏర్పాటు అయినప్పటికీ ప్రభుత్వపరంగా కార్యాలయాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్వో ఎండిఓ పోలీస్ స్టేషన్ సొంత భవనాలకు శంకుస్థాపన కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్రామస్థాయి కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జూన్ 6 వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభ స్థలం ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

పర్యటన సందర్భంగా, ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ మీడియాతో మాట్లాడారు. తురకపల్లి మండలంలోని తిరుమలపురం అభివృద్ధి శంకుస్థాపనల కు జూన్ 6 న జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలని, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 6న తురకపల్లి మండలం రూ 1500 కోట్లతో పనులకు శంకుస్థాపన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఉన్న ప్రాంతం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు దశాబ్దాలుగా ఆలేరు ప్రాంత రైతాంగం సాగునీటి కోసం పడుతున్న కష్టాలకు పరిష్కార మార్గంగా గంధ మల్ల రిజర్వాయర్ శంకుస్థాపన జరగనుందని తెలిపారు. సాగునీటి సమస్య పరిష్కారానికి గంధ మల్ల రిజర్వాయర్ శంకుస్థాపనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న సందర్భంగా జరిగే సభను జయప్రదం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి :ఎరుకల వెంకటేష్ గౌడ్ జూన్ 6 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలంలోని తిరుమల పురం గ్రామంలో జరిగే బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున జనం హాజరుకావాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. అభివృద్ధి కి శంకుస్థాపన కార్యక్రమానికి విజయవంతం చేయాలని జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున పార్టీ శ్రేణులు వర్గాలు, కార్యకర్తలు రావాలని కోరారు.

# పేదల సొంతింటి కల సహకారం ఇందిరమ్మ ఇండ్లు

**ఇంటి స్థలం లేనివారికి ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టించి ఇస్తాం**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 4 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంత ఇంటి కల సహకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొని రావడం జరిగిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. బుధవారం రోజు చౌటుప్పల్ మండలం లో దామెర గ్రామం లో స్థానిక ఫంక్షన్ హాల్ లో సంస్థనారాయణ పూర్ మండలం లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం పత్రాలను అందజేశారు. నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఆలస్యమైన విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత మాపై ఉన్నదని తెలిపారు. సంక్షేమయు పథకాలు పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందని , ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి స్టీలు, సిమెంట్ యాజమాన్యం తో మాట్లడి తక్కువ ధరకు అందించేలా కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, మొదటి ప్రాధాన్యత పరంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందని పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మఈ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు అతి తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల సహాయం పొందాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న వెంటనే ప్రభుత్వం మీ ఖాతాల్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి బేస్మెంట్ వాల్స్, పై కప్పు కు ప్రభుత్వం ద్వారా పేదలకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మంచి రోజులు ఉన్నాయని ప్రతి ఒక్క లబ్ధిదారులు అతి తొందరగా ముందుగా బేస్మెంట్ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# హక్కులను అడిగితే నిర్బంధాన్ని ప్రయోగిస్తూ దాడులు చేస్తున్నారు

**జిల్లా స్థాయి రాజకీయయు శిక్షణా తరగతులను జయప్రదం చేయండి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 4.** : ప్రజలు ప్రభుత్వాన్ని తమకున్న హక్కులను అడిగినా..., ప్రశ్నించినా.... నిర్బంధాన్ని ప్రయోగిస్తూ దాడులు చేస్తున్నారని ,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ వాపోయారు. బుధవారం భూధాన్ పోచంపల్లి పట్టణ కేంద్రం పార్టీ కార్యాలయంలో ,ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ,జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో (శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్ ) నిర్వహిస్తున్న తరగతులకు శాఖ కార్యదర్శులు, మండల, జిల్లా కమిటి సభ్యులు పాల్గొనాలని కోరారు. సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, ప్రజల పై పెను భారాలను మోపుతుంది అని విమర్శించారు . గ్యాస్ సబ్సిడీ





తగ్గించి బ్యాంకులో డబ్బులు వేస్తామని చెప్పి, క్రమక్రమంగా సబ్సిడీని ఎత్తివేసి గ్యాస్ ధర పెంచారని ధ్వజమెత్తారు. దేశంలోని ప్రతి ప్రభుత్వ రంగ సంస్థను, కార్పొరేట్ శక్తులకు అప్పనంగా ధారా దత్తం చేస్తున్నాడని విమర్శించారు. దేశంలో జీవిస్తున్న ఏ వ్యక్తి కూడా సంతోషంగా లేరని భయంతో బతుకుతున్న పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి, అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి నేటికీ 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు అన్నారు. రైతు భరోసా నేటికి పూర్తిస్థాయిలో అందలేదని, పోచంపల్లి మండలానికి ఇంతవరకు రాకపోవడం శోచనీయమన్నారు. రైతు భరోసా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వద్ద స్పష్టమైన వైఖరి లేదని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పై, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపైన క్యాడర్ కు అవగాహన కల్పించి, పోరాటాలు రూపొందించడానికి, సిపిఎం జాతీయ మహాసభలలో తీసుకున్న రాజకీయ నిర్మాణ కర్తవ్యాల కు అనుగుణంగా, జరుప తలపెట్టిన తరగతులను విజయవంతం చేయాలని, తగిన సహకారం అందించాలని నర్సింహ కోరారు. క్లాసుల ను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు యం. సాయిబాబు, ఎస్. వీరయ్య , సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, యండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య బోధిస్తారని నర్సింహ తెలియజేశారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కమిటీ సభ్యులు నెలికంటి జంగయ్య, పట్టణ కమిటీ సభ్యులు కోడే బాల్ నర్సింహ, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, బేతి కమలమ్మ, మండల పట్టణ నాయకులు కోట భూపాల్ రెడ్డి, కోట పాండురంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, పి. రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**గ్రామ గొర్రెలు, మేకల సహకార సంఘం (సొసైటీ) ఎన్నికలు నిర్వహించాలి..**

**జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్.**

**మహబుబాబాద్ జిల్లా డోర్నకల్ జూన్ 4. :** గొల్ల కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం డోర్నకల్ మండల కేంద్రంలో అశోక్ భవనంలో నిర్వహించిన గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం డోర్నకల్ మండల సదస్సు మండల అధ్యక్షులు నూకల లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా జిఎంపిఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామని హామీని ఇవ్వడం జరిగింది. అలాగే సొసైటీ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ఆరు లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీలు ఇచ్చి 20 నెలలు గడుస్తున్నప్పటికీ కూడా హామీలు నెరవేర్చడానికి ప్రభుత్వంలో ఏ ఎలాంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించలేదని వెంటనే కేటాయించాలని, గ్రామాలలో గొర్రెలు, గ్రామాల మేకల పెంపకం దార్ల సహకార సంఘాల (సొసైటీల) ఎన్నికలు గడువు దాటిపోయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ఎన్నికలు నిర్వహించడం లేదు. దానివలన గ్రామ సొసైటీలు కుంటుపడుతున్నాయని, వెంటనే గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జీవాలకు సరిపోను నట్టల మందులు, ఇతర వ్యాక్సిన్లకు సరిపోను నిధులు కేటాయించాలని వారు ఈ సందర్భంగా అన్నారు. గొర్రెల పెంపకం దారులకు ఇచ్చిన జీవోలను గ్రామస్థాయిలో అమలయేటట్టుగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించి పై సమస్యలన్నిటిని పరిష్కరించాలని లేని యెడల జిఎంపిఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని వారు



ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేశబోయిన మల్లేశం, నూకల ఉపేందర్, అయోధ్య రామయ్య, మీగడ లింగయ్య, సత్తి ధోని, ఉప్పనపల్లి శ్రీనివాస్, దాసరి మల్లేశం, పసుల పుల్లయ్య ,బొల్లం ఐలయ్య, బసన బోయిన అప్పారావు, చిన్నాల నాగయ్య, ఒట్టే మల్లయ్య, సోమనబోయిన వెంకన్న, కానబోయిన వెంకన్న, బడేటి రాజేష్ ,జిక్కుల వీరబాబు, బచ్చనబోయిన అనిల్ ,వేల్పుల లచ్చయ్య, జక్కుల ఐలయ్య మాదాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నర్సంపేట సీఐ రఘుపతి రెడ్డి ని కలిసిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు



**నర్సంపేట తెలంగాణ సేన :** ఈ రోజు నర్సంపేట పట్టణం లోని పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధుల్లో చేరిన పట్టణ సి.ఐ. రఘుపతి రెడ్డి ని స్థానిక స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందించాలని టౌన్ సి.ఐ. ని వారు కోరినారు. ఈ సందర్భంగా టౌన్ సి.ఐ. రఘుపతి రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంధంగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంధ సంస్థలకు తమ వంతు పోలీస్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో ప్రతిభా సంస్థ నిర్వాహకులు, వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఏ.ఎస్.ఆర్. సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వచ్ఛంధ వాలంటీర్ కాసుల వెంకటాచారి, గన్ మెన్ మహేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు పేదల పై జరుగుతున్న దాడులను అరికట్టండి

**నూతన పట్టణ సిఐ రమేష్ ను సన్మానించిన సందర్భంగా**

**బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోడీ రాందేవ్**




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 4 :** మహిళలు పేదలు పై జరుగుతున్న దాడులను అరికట్టాలని ,నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పట్టణ సీఐ రమేష్ కు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోడీ రాందేవ్ బాబా విజ్ఞప్తి చేశారు. బుధవారం భువనగిరి పట్టణగా బాధ్యతలు స్వీకరించిన నూతన సిఐ రమేష్ ను మర్యాద పూర్వక కలిసి సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ అగ్రవర్ణ పేదలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని కోరారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నిష్పక్షపాతంగా ఎన్నికల జరిగేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ వతుడులకు తలొగ్గకుండ, పట్టణ ప్రాంతంలో టికెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సందర్భంగా శ్రీరామ్ శరత్, కంఠం కిషోర్ పటేల్, నర్సింగరావు, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భారీ బందోబస్తు



**రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 4. :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆకాంక్ష యాదవ్ తో కలిసి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి బహిరంగ సభ కోసం 1500 మంది వివిధ హోదాలలోని పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ప్రజలకు, వాహనదారులకు, ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అందులో భాగంగా రహదారికి రాకపోకలకు అంతరాయం, ఇబ్బందులు కలగకుండా దారిని మళ్ళి ఇస్తామని వివరించారు. ముఖ్యంగా సభా స్థలం పరిసరాల్లో, హెలిపాడ్ పోలీసుల పర్యవేక్షణలో ఉంటాయని, బహిరంగ సభలో సందర్భంగా, బెటాలియన్ ,గ్రే హ్యాండ్స్, అత్యంత ప్రాముఖ్యత కలిగిన పోలీస్ యంత్రాంగాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వివిధ గ్రామాల ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు వాహనాలలో ఎస్కార్ట్ గా ఒక పోలీసును నియమించడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాలుగా భద్రత చర్యలు పటిష్టవంతం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కమిషనర్ ఆఫ్ పోలీస్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు

# పిల్లలను ప్రభుత్వ బడికి పంపించాలి

**హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




**బన్సీలాల్ పేట్, జూన్ 4 :** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని, నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మౌలిక సదుపాయాలన్నీ కూడా ప్రభుత్వం సమకూర్చున్నదని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సికింద్రాబాద్ మండల పరిధిలోని భోలక్ పూర్ లో ఉన్న మేకలమండి ప్రాథమికొన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. కొత్తగా నిర్మించిన విశాలమైన అదనపు తరగతి గదులను, విద్యార్థులకు అనుకూలంగా ఉన్న టాయిలెట్స్ బ్లాక్ ను ఆయన పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. ప్రైవేటు పాఠశాల కంటే దీటుగా మేకల మండి పాఠశాల రూపుదిద్దుకున్నదని, అందరూ కలిసి అడ్మిషన్లు పెంచడానికి సహకరించాలని కలెక్టర్ వారితో అన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం తప్పకుండా కల్పిస్తుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి రాజు, కోశాధికారి శేషగిరిరావు, కే. మల్లికార్జున రెడ్డి కలిసి ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఏడవ తరగతి పాసై ఈ ఏడాది నుండి ఎనిమిదవ తరగతి లోకి వెళ్తున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను, ఉపాధ్యాయులను వెంటనే మంజూరు చేయాలని, ఉన్నత పాఠశాలగా స్కూలు అప్ గ్రేడ్ చేయాలని వారు కోరారు. సికింద్రాబాద్ తాసిల్దార్ పాండు నాయక్, విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగం ఈఈ షఫీ, డిఈ సంజీవ్, ఏఈ వెంకట్, కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి, పాఠశాల హెచ్.ఎం. స్వరూప, పూర్వ హెచ్.ఎం.మల్లికార్జున రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బంగారు రైతు అవగాహన కార్యక్రమం



**చొప్పదండి, తెలంగాణ సేన న్యూస్ :** చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ లోగల రైతు వేదికలో " బంగారు రైతు అవగాహన కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ హాజరై వారు ఆయిల్ ఫాం పంటల సాగునుద్దేశించి వారు మాట్లాడుతూ గోద్రెజ్ కంపనీ వారి ఆధ్వర్యంలో లోహియా గ్రూపే ఆఫ్ కంపనీ వారి సౌజన్యంతో ఫాంఆయిల్ తోటల పెంకం కోసం రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు అనగా అంతర పంటలకి గాను ఎకరకి 4200 ఆర్థిక సహాయాన్ని అందింస్తున్న విషయాన్ని తెలియజేస్తూ పండించిన పంటనుకూడా కంపనీ వారే మార్కెటింగ్ చేసేభాద్యను తీసుకొని పంటను కొనేందుగాను గ్యారంటీ కార్డుని అందిస్తుందని చెప్పారు. వ్యవసాయం చేయుటలో ఏఏపంటలు వేయాలి, ఏపంటలు వేస్తే లాభాలు ఎలావుంటాయో వాటిని బేరీజు వేసుకొని వాటిని క్షణ్ణంగా తెలుకొని ఒక అవగాహనతో ఈ ఫాంఆయిల్ పంటలపై మొగ్గుచూపాడు. మన గ్రామంలో ఆయిల్ పామ్ పంటను పండి స్తున్న నేటి సన్మానగ్రహీత శ్రీ ముద్దసాని నారాయణ గారి అభినందనలను తెలియజేస్తూ వారిని ఆదర్శంగాతీసుకొని అత్యధికంగా రైతులు ఈ ఫాంఆయిల్ పండించుటకు ముందుకొచ్చి పంటల్ని బాగా పండించి అధికమైన లాభాలనుగడిస్తూ రైతురాజుగా జీవిస్తూ రైతురాజుగా మరో క్రొత్త తరానికి నాంది పలికి రైతేరాజు అనే నూతన యుగాన్ని సృష్టించాలని కోరుకుంటూన్నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అదికారిని కవిత, లోహియా మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వంశీ కృష్ణ, ముద్దసాని నారాయణ, కర్రే అఖిల్ రైతులు మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమ కాంగ్రెస్ కే సాధ్యం : మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తెలంగాణసేన: సిద్ధిపేట జిల్లా** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డ్ లో పోచమ్మ దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు మేలు కలుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గాడిపల్లి భాస్కర్, సమీర్, సుభాష్ చంద్రబోస్, మొనగారి రాజు, నక్క రాములు గౌడ్, లక్ష్మారెడ్డి, కొండల్ రెడ్డి,గాడిపల్లి శ్రీనివాస్, పంజాల రమేష్ గౌడ్, అజార్, దయ్యాల యాదగిరి, శివులు, అరుణ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విస్తృతంగా పారిశుద్ధ్య పనులు

**తాజా మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి**




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 4 :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పారిశుద్ధ్య సిబ్బందితో ముందస్తు చర్యలు ను చేపట్టినట్లుతాజా మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎనిమిదో వార్డు పరిధిలోని , జంఖానా గూడెం , సీతానగర్ బస్తీ లలో విస్తృతంగా పారిశుద్ధ్య కార్మికులు తో పరిశుభ్రం పనులు నిర్వహించారు. మురికి కాలువలలో ,చెత్త పేరుకుపోవడం వల్ల, ఈగలు, దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నందున, తక్షణ చర్యలుగా ఎనిమిదో వార్డు పరిధిలోని మున్సిపాలిటీ సిబ్బందితో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది అని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబితా గోపాల్, మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత, జవాన్ నర్సింగరావు ,మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు పోతే సహించేది లేదు

**శ్రేయాన్స్ మరణం తీవ్రంగా కలచివేసింది**

**ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి**

**ప్రమాదాలు జరగడానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ**



జడ్చర్ల, జూన్ 4: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడితే సహించేది లేదని, అందుకు కారకులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. జడ్చర్ల పట్టణంలోని మూడవ వార్డులో బుధవారం విద్యుత్ షాక్ తో శ్రేయాన్స్ అనే పదేళ్ల బాలుడు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదనను వ్యక్తం చేసారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయని వాటి కారణంగా ప్రజల ప్రాణాలకు ఆపద వాటిల్లకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులదేనని స్పష్టం చేసారు. ప్రత్యేకించి వానా కాలంలో విద్యుత్ ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అన్ని ప్రాంతాల్లోనూ రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని బుధవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి కోరారు. రక్షణ లేని ట్రాన్స్ఫర్మర్ల వద్ద ప్రమాదాలు జరగడంతో పాటుగా గాలి వానలకు విద్యుత్ వైర్లు తెగిపడటం వల్ల కూడా ప్రాణాలు పోయే ప్రమాదాలు సంభవిస్తాయని ఆందోళన వ్యక్తం చేసారు. అందుకే అధికారులు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాతంతాలను గుర్తించి, వాటిని నివారించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని సూచించారు. దీని కోసం అవసరమైతే అదనపు నిధులను ప్రభుత్వం నుంచి తీసుకురావడానికి తాను కృషి చేస్తానన్నారు. అయితే ఇటీవల జడ్చర్లలో జరిగిన విద్యుత్ ప్రమాదాల్లో అధికార సిబ్బంది నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు వస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ అధికారుల తప్పిదాలు, నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడితే తాను సహించేది లేదని, అందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు.

హృదయం ద్రవించిపోయింది: బుధవారం జడ్చర్లలోని 3వ వార్డులో విద్యుత్ షాక్ తో మరణించిన శ్రేయాన్స్ ను చూసి తన హృదయం ద్రవించి పోయిందని, జరిగిన సంఘటన తనను కలచివేసిందని అనిరుధ్ చెప్పారు. శ్రేయాన్స్ తండ్రి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొక్కా రాఘవేందర్ ను ఎమ్మెల్యే ఫోన్ లో పరామర్శించారు. బంగారు భవిష్యత్తు కలిగిన బాలుడి జీవితం ఇలా అర్థాంతరంగా ముగిసిపోవడం ఎంతో బాధాకరమని చెప్పారు. ఆ చిన్నారి మృతితో ఆ కుటుంబానికి ఏర్పడిన లోటు ఎవరూ పూడ్చలేనిదన్నారు. అయినా ఈ ఆపద సమయంలో ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ౄ అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళారెడ్డి శ్రేయాన్స్ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. బొక్కా రాఘవేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# నిజాం నిరంకుశత్వాన్ని ధిక్కరించిన సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి

**118 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూన్ 4** : నిజాం నిరంకుశ పాలనను ధిక్కరించి , సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన యోధుడు రావి నారాయణరెడ్డి అని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ శ్లాఘించారు. బుధవారం118 వ జయంతి సందర్భంగా భువనగిరి సిపిఐ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అశోక్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ పై తిరుగుబాటు చేసి, రైతాంగ సాయుధ పోరాటాలు నడిపిన విప్లవ సేనాని నారాయణ రెడ్డి అని కొనియాడారు. నిజాం సంస్థానాన్ని భారత యూనియన్ లో కలిపేందుకు నిజాం ను, గద్దె దించాలని చేపట్టిన, పోరాటాలు భూమి ,భక్తి, విముక్తి ,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటలు తిరుగు బాటులను గుర్తు చేశారు . దున్నే వాడికే భూమి కావాలని నినాదించిన ప్రథమ వ్యక్తి గా, తనకు సంబంధించిన 500 ఎకరాలు సొంత భూమిని పేదలకు పంచిన త్యాగశీలి అని కీర్తించారు. తెలంగాణలో వినోభావే చేపట్టిన భూదానోద్యమానికి మార్గదర్శిగా ముందుండి నడిపించారు అని ,నిజాం నిరంకుశ రాచరిక వ్యవస్థ పోవాలని సాయుధ సమరానికి పిలుపునిచ్చిన విప్లవకారుడు అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో



మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ముద్దసాని రాములు తదితరులు పాల్గొన్నారు

# మంత్రివర్గ సమావేశంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయండి

**సీఎం రేవంత్ రెడ్డికి నర్సంపేట డిపో జేఏసీ విజ్ఞప్తి**

**నర్సంపేట తెలంగాణ సేన** : నర్సంపేట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జూన్ 5 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగు మంత్రివర్గ సమావేశంలో "ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం" చేస్తూ కీలక ప్రకటన చేయాలని ఆర్టీసీ నర్సంపేట డిపో జేఏసీ చైర్మన్ కె.రంగయ్య, వైస్ చైర్మన్ గొలనకొండ వేణు సీఎం రేవంత్ రెడ్డికి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రావాలని 40 వేల మంది యావత్ ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సహా విశేష కృషి చేశామని, గెలుపులో భాగస్వామ్యం అయ్యామని వారు గుర్తు చేశారు. ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అయితే



తమ జీవితంలో అద్భుతం జరుగుతుందని కార్మికులు ప్రతి రోజు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం అయినటువంటి ప్రభుత్వ విలీనం అడుగు దూరంలో ఆగిందని, దాన్ని కేబినెట్ సమావేశంలో "విలీనం అమలు తేదీ" ని సగర్వంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి కార్మికుల జీవితాలలో వెలుగు నింపాలని వారు కోరారు. మహిళా ప్రయాణీకుల కోసం ఉచిత మహాలక్ష్మి పథకం విజయవంతం కావడానికి, ప్రభుత్వానికి ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. పూర్తి స్థాయిలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ప్రభుత్వంపై ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడదని, ప్రతి నెల మహాలక్ష్మి డబ్బులతోనే ట్రెజరరీ నుండి జీతాలు సులభంగా ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం చెల్లించవచ్చని వారు అన్నారు. విలీనంతో పాటు రెండు పీఆర్సీలు 2021 మరియు 2025 ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రకటిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు, కుటుంబ సభ్యులందరం జీవితాంతం ఋణపడి ఉంటామని రంగయ్య, వేణు తెలిపారు.

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా ఆరోగ్యానికి బూస్ట్, జుట్టు, చర్మం అందం రెట్టింపు











సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటీషియన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది

# చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

**చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:**

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిథులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగానాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

**తయారీ విధానం:**

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.
5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

# మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..




పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.

**మామిడి పొడిని ఎలా తయారు చేయాలంటే?**

మామిడి గింజలను ఎండలో బాగా ఎండబెట్టాలి. తరువాత వాటిని మిక్సీలో పొడిగా చేసుకోవాలి. తరువాత ఈ పొడిని టీలో కలిపి ప్రతిరోజూ తాగవచ్చు. లేదా స్మూతీలు, జ్యూస్‌లలోనూ చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది

# రుచిగా ఉంటుందని మీరూ ఫ్రైలు ఇలా చేస్తున్నారా? ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..



కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు.. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా ఆరోగ్యానికి బూస్ట్,

# జుట్టు, చర్మం అందం రెట్టింపు









సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటీషియన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

**1 / 5**

రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

**2 / 5**

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

**3 / 5**

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను



తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

**4 / 5**

రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది

## ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?

# వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

**ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..**

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

**ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం**

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం**



ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

**ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..**

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

# థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!




థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి.

థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

**థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?**

**సాల్టెడ్ నట్స్**

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

**కాల్చిన చేపలు**

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు**

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లుజి**

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

**క్యాబేజీ, బ్రోకలీ**

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు**

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

**చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:**

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిథులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగానాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

**తయారీ విధానం:**

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.
5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

## మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..



పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.

**మామిడి పొడిని ఎలా తయారు చేయాలంటే?**

మామిడి గింజలను ఎండలో బాగా ఎండబెట్టాలి. తరువాత వాటిని మిక్సీలో పొడిగా చేసుకోవాలి. తరువాత ఈ పొడిని టీలో కలిపి ప్రతిరోజూ తాగవచ్చు. లేదా స్మూతీలు, జ్యూస్‌లలోనూ చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది

## రుచిగా ఉంటుందని మీరూ ఫ్రైలు ఇలా చేస్తున్నారా? ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..



కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు.. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

## బీఎస్ఎన్ఎల్‌లో కేవలం రూ.147 ప్లాన్‌తో

# 30 రోజుల వ్యాలిడిటీ.. బెనిఫిట్స్ ఇవే




ఈ ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, రోజుకు 3% డేటా, రోజుకు 100 లను అందిస్తుంది. డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 %ఖఎజాం%కి తగ్గుతుంది. ప్రతిరోజూ ఎక్కువ ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారులకు.. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన వినియోగదారుల కోసం అత్యంత చౌకైన ప్లాన్‌ను ప్రారంభించింది. మీరు తక్కువ బడ్జెట్‌లో ఒక నెల మొత్తం వ్యాలిడిటీ ఒక ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఈ ప్లాన్ వినియోగదారులకు ఉపయోగకరంగా ఉంటుంది. బీఎస్ఎన్ఎల్ చౌకైన ప్లాన్ రూ. 147 నుండి ప్రారంభమవుతుంది. రూ. 147 ప్లాన్ 30 రోజులు. మీరు ఈ ప్లాన్ ఒక రోజు ధరను పరిశీలిస్తే, అది కేవలం రూ. 5 మాత్రమే. మీరు తక్కువ బడ్జెట్‌లో మంచి రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే ఈ ప్లాన్‌లు మీకు మంచి ఎంపిక కావచ్చు. బీఎస్ఎన్ఎల్ రూ.147, రూ.247, రూ.299 ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ మూడు ప్లాన్‌లు 30 రోజుల చెల్లుబాటుతో వస్తాయి. కానీ ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయి.

**మహిళలకు షాక్.. భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!**

**రూ.147 ప్లాన్:**

బీఎస్ఎన్ఎల్ రూ.147 ప్రీపెయిడ్ ప్లాన్ 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ లో వినియోగదారులు అపరిమిత వాయిస్ కాలింగ్ సేవను పొందుతారు. దీనితో పాటు 10% డేటా కూడా లభిస్తుంది. 10%డేటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 కి తగ్గుతుంది. ఎక్కువ కాల్స్ చేయాల్సిన, తక్కువ డేటా అవసరమయ్యే వినియోగదారులకు ఈ ప్లాన్ మంచిది.

**రూ. 247 ప్రీపెయిడ్ ప్లాన్:**

247 రూపాయల బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. దీనిలో వినియోగదారులు అపరిమిత కాలింగ్, 50% డేటా, రోజుకు 100 ల సౌకర్యాన్ని పొందుతారు. డేటా అయిపోయిన తర్వాత వేగం మళ్ళీ 40 %ఖఎజాం% కి తగ్గుతుంది. ఈ ప్లాన్ అదనపు ప్రయోజనం ఏమిటంటే ఇందులో బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్ సౌకర్యం, రూ.10 టాక్ టైమ్ కూడా ఉన్నాయి.

**వంటగది గ్యాస్ సిలిండర్‌కు ఎరుపు రంగు ఎందుకు ఉంటుంది? అసలు రహస్యం ఇదే?**

**రూ. 299 ప్రీపెయిడ్ ప్లాన్**

రూ.299 ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, రోజుకు 3%+ డేటా, రోజుకు 100 %హమీ%లను అందిస్తుంది. డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40ి తగ్గుతుంది. ప్రతిరోజూ ఎక్కువ ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారులకు ఈ ప్లాన్ ప్రయోజనకరంగా ఉంటుంది. మొత్తంమీద బీఎస్ఎన్ఎల్ ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లు వివిధ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. మీకు కాల్స్ మాత్రమే అవసరమైతే రూ. 147 ప్లాన్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. మీకు మరిన్ని డేటా, %హమీ% సర్వీస్ కావాలంటే మీరు రూ. 247 లేదా రూ. 299 ప్లాన్‌లను ఎంచుకోవచ్చు.

# 1000 యూట్యూబ్ వ్యూస్‌కు ఎంత ఆదాయం




ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత.. నేటి డిజిటల్ యుగంలో వినోదం, ఆదాయానికి ఒక ప్రధాన వేదికగా మారింది. ఎవరైనా తమ ఆసక్తి లేదా నైపుణ్యం వీడియోను ఇంటి నుండే సృష్టించి లో అప్‌లోడ్ చేయవచ్చు. ఆ వీడియో లక్షలాది మందికి చేరుతుంది. అందువల్ల చాలా మంది మనస్సులో ఎప్పుడూ ఒక ప్రశ్న ఉంటుంది: "లో 1000 వ్యూస్‌కు ఎంత ఆదాయం వస్తుంది? ఈ ప్రశ్నకు సమాధానం గురించి అనేక పుకార్లు, ఊహాగానాలు ఉన్నాయి. కానీ మీరు నిజమైన సమాచారం ఏంటో తెలుసుకుందాం.

**అంటే ఏమిటి?**

అంటే "కాస్ట్ పర్ మిల్లె", అంటే 1000 వ్యూస్‌లకు మీరు సంపాదించే డబ్బు. వీక్షకులు వీక్షించే ప్రకటనల ఆధారంగా ఆదాయాన్ని కొలవడానికి ఇది ఉపయోగపడుతుంది. అంటే "క్లిక్‌కి అయ్యే ఖర్చు", ఇది వీక్షకులు ఒక వీడియోపై క్లిక్ చేసినప్పుడు మీకు లభించే మొత్తం డబ్బు. వీక్షకుడు వీడియో మాత్రమే చూస్తే, వర్తిస్తుంది. కానీ వారు దానిపై క్లిక్ చేస్తే, వర్తిస్తుంది. ఈ రెండు మోడల్స్ సృష్టికర్తలకు ప్రాథమిక ఆదాయ వనరులు.

**1000 వ్యూస్‌ల నుండి ఎంత ఆదాయం వస్తుంది?**

1000 వ్యూస్‌లు వస్తే వెంటనే చాలా డబ్బు సంపాదిస్తామనే అపోహ చాలా మందికి ఉంది. కానీ వాస్తవం భిన్నంగా ఉంది. భారతదేశంలో సగటు రూ.20, రూ.150 మధ్య ఉంటుంది. కానీ ఇది కేవలం దాని వ్యూస్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రతి వెయ్యి వీక్షణలకు సగటున 200 నుండి 300 వస్తున్నాయి. కాబట్టి వాస్తవ ఆదాయాలు రూ.5 నుండి రూ.40 మధ్య ఉంటాయి. ఈ రేట్లు ప్రతి ఛానెల్ అంశం, ప్రేక్షకులు, ప్రకటనల ఆకృతిని బట్టి మారుతూ ఉంటాయి.

**ఆదాయాలను ఏది ప్రభావితం చేస్తుంది?**

ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత, విద్య వంటి అంశాలపై ఎక్కువ ప్రకటనలు ఉన్నాయి. ఇది ఆదాయాన్ని పెంచుతుంది. ఇంకా, వీడియో నిడివి, ఎంగేజ్‌మెంట్ రేటు, థంబ్‌లైన్, టైటిల్ కూడా జనాలను ఆకర్షించడంలో పాత్ర పోషిస్తాయి.

**జబతీతీవఅ 500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**శీబుబఎవలో డబ్బు సంపాదించడానికి ఇతర మార్గాలు:**

ఒక్కటే సరిపోదు. %శీబుబఎవ% ఆదాయాలకు ఇంకా చాలా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. స్పాన్సర్ చేయబడిన వీడియోలు బ్రాండ్‌లతో నేరుగా పని చేయడం ద్వారా పొందవచ్చు. అనుబంధ మార్కెటింగ్ ద్వారా సృష్టికర్త మరొక కంపెనీ ఉత్పత్తులకు లింక్‌ను అందిస్తారు. అలాగే కొనుగోళ్లపై కమీషన్ సంపాదిస్తారు. ఛానల్ సభ్యత్వాలు, సూపర్‌చాట్, వస్తువుల అమ్మకం కూడా ముఖ్యమైన వనరులు. అందువల్ల, క్రమం తప్పకుండా, తీవ్రంగా పనిచేసే యూట్యూబర్‌లకు వివిధ ఆదాయ ద్వారాలు తెరిచి ఉంటాయి.

## ఫింగర్ ప్రింట్, ఫేస్ అన్‌లాక్, పిన్.. ఇందులో

# ఏ పాస్‌వర్డ్ ఎక్కువ భద్రతను అందిస్తుంది!




ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపు ను దొంగిలించడం ద్వారా.. ఫోటోలు, వీడియోలు, ముఖ్యమైన పత్రాల నుండి బ్యాంకింగ్ వివరాల వరకు మన మొబైల్ ఫోన్లలో మన వ్యక్తిగతమైనవి చాలా వరకు సేవ్ చేసుకుంటాము. అందువలన ప్రతి ఒక్కరూ ఫోన్ భద్రతను బలంగా ఉంచడానికి ప్రయత్నిస్తారు. భద్రత కోసం కొంతమంది తమ ఫోన్‌ను సురక్షితంగా ఉంచుకోవడానికి వేలిముద్ర, ఫేస్ అన్‌లాక్‌ను ఉపయోగిస్తారు. మరికొందరు పిన్ కోడ్‌ను ఉపయోగిస్తారు. కానీ ఈ మూడు ఎంపికలలో ఏది బలమైన భద్రతను అందిస్తుంది? దీని గురించి తెలుసుకుందాం.

**వేలిముద్ర సెన్సార్:**

నేడు చాలా మంది తమ ఫోన్‌ను లాక్ చేయడానికి ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌ను ఉపయోగిస్తున్నారు. దీనికి కారణం సెన్సార్ ఫోన్‌ను త్వరగా అన్‌లాక్ చేస్తుంది. కానీ బలమైన భద్రత కోసం వేలిముద్ర సెన్సార్ మంచి ఎంపిక కాదు. ప్రతి వేలిముద్ర ప్రత్యేకంగా ఉంటుందనేది నిజమే. కానీ మీరు నిద్రపోతున్నప్పుడు ఎవరైనా సెన్సార్‌పై వేలు పెట్టడం ద్వారా మీ ఫోన్‌ను అన్‌లాక్ చేయవచ్చు.

**ఇవే 3 పెద్ద కారణాలు**

**ఫేస్ అన్‌లాక్:**

ముఖ గుర్తింపు సాంకేతికతను కూడా మోసం చేయవచ్చు. 2%ఔ% ముఖ గుర్తింపు ఉన్న సెన్సార్లను సులభంగా మోసం చేయవచ్చు. కానీ 3% స్కానింగ్ ఉన్న స్మార్ట్‌ఫోన్‌లలో (ఐఫోన్‌లు) అలాంటి ప్రమాదం తక్కువగా ఉంటుంది.

**పిన్ కోడ్:**

ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపును దొంగిలించడం ద్వారా పిన్ కోడ్‌ను నకిలీ చేయడం సాధ్యం కాదు. మీరు కొన్ని ప్రత్యేక అక్షరాలతో పాస్‌వర్డ్‌ని ఉపయోగిస్తే మీ ఫోన్ భద్రతను బలోపేతం చేసుకోవచ్చు. పెద్ద అక్షరాలు, చిన్న అక్షరాలు, చిహ్నాలు, సంఖ్యలు బలమైన పాస్‌వర్డ్‌లో ఈ విషయాలన్నీ ఉండాలి. తద్వారా ఎవరైనా పాస్‌వర్డ్‌ను సులభంగా ఛేదించలేరు. మూడు ఎంపికలలో అత్యంత సురక్షితమైన ఎంపిక గురించి ఎంచుకోండి.

## సీటు వద్దకే భోజనం.. ఇక ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా.. ఐఆర్‌సీటీసీ కొత్త సర్వీస్



ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల కోసం గొప్ప, సౌకర్యవంతమైన సేవను ప్రారంభించింది. ఈ ఇ-ప్యాంట్రీ సేవ ఇప్పుడు రైలు సీట్లలో ప్రయాణికులకు శుభ్రమైన, సకాలంలో ఆహారాన్ని అందిస్తుంది. గతంలో ప్రీమియం రైళ్లలో మాత్రమే ఆహారం కోసం ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ సౌకర్యం మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా ప్రారంభించారు. ప్రయాణ సమయంలో అధిక ఛార్జీలు, అనధికార విక్రేతలు, నాణ్యత లేని ఆహారం గురించి తరచుగా ఫిర్యాదు చేసే ప్రయాణికులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. నాణ్యమైన ఆహారంతో పాటు బడ్జెట్ ధరల్లోనే లభించనుంది. ఈ-ప్యాంట్రీ అనేది ప్రారంభించిన డిజిటల్ భోజన బుకింగ్ సౌకర్యం, ఇది మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణికుల సీటు వద్ద భోజనం అందిస్తుంది. కన్ఫర్మ్, లేదా పాక్షికంగా ధృవీకరించిన టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు ఈ సేవను పొందవచ్చు. ప్యాంట్రీ కార్ అందుబాటులో ఉన్న రైళ్లలో ఈ సేవ వర్తిస్తుంది.

**500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**సేవను ఎలా ఉపయోగించాలి?**

టికెట్ బుక్ చేసుకునేటప్పుడు లేదా తరువాత బుక్ చేసిన టికెట్ హిస్టరీ విభాగానికి వెళ్లి ఇ-ప్యాంట్రీ ఆప్షన్‌ను ఎంచుకోండి. బుకింగ్ తర్వాత, మీకు లేదా ఇమెయిల్ ద్వారా మీల్ వెరిఫికేషన్ కోడ్ అందుతుంది. ప్రయాణ రోజున మీ %వీఎజ% కోడ్‌ను చూపించడం ద్వారా మీ సీటు వద్ద భోజనం పొందండి.

**ఈ-ప్యాంట్రీ సేవ ముఖ్య లక్షణాలు:**

ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. %×=జుజ% లైసెన్స్ పొందిన విక్రేతలు మాత్రమే ఆహారాన్ని అందిస్తారు. %వీఎజ% కోడ్ ద్వారా గుర్తింపును నిర్ధారించడం, సరైన ప్రయాణికుడికి ఆహారాన్ని డెలివరీ చేయడం. ప్రతి ఆర్డర్, పన్ను సమ్మతి డిజిటల్ పర్యవేక్షణ ఉంటుంది. ఆహారం డెలివరీ కాకపోతే డబ్బులు రీఫండ్ అవుతుంది. దానికి సంబంధించిన సమాచారం %హమీ%/ఇమెయిల్/వాట్సాప్ ద్వారా ప్రయాణికుడికి అందుతుంది ఈ సేవ భారతదేశంలోనే అత్యంత దూరం ప్రయాణించే రైలు వివేక్ ఎక్స్‌ప్రెస్ (22503/04)తో ప్రారంభించింది. రాబోయే 60 రోజుల్లో మరో 25 రైళ్లలో (100 రాక్‌లు) ఇది అమలు చేయనున్నారు. ఇది విజయవంతం అయిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న ఇతర మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రవేశపెట్టనున్నారు.

## 2వేల రూపాయల నోట్లపై

# రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన



జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉండగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని %=దీ×% ప్రకటనలో తెలిపింది. ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది. జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు.

**మార్కెట్లో ఇంకా చాలా నోట్లు ఉన్నాయి:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ. 6,181 కోట్ల విలువైన 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. 6,181 కోట్ల విలువైన ఈ 2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

## వరద నీటిలో దూసుకుపోతున్న థార్.. వైరల్ అవుతున్న వీడియో..!




మన దేశంలో విడుదలైన అన్ని మోడళ్ల కార్లలోనూ మహీంద్ర థార్ కు ఎంతో ప్రత్యేకత ఉంది. పెద్దల నుంచి యువత వరకూ దీనికి అభిమానులే. రోడ్డుపై ఈ కారు కనిపించిందంటే చ్చాలు అక్కడే ఆగి చూసేవాళ్లు ఎందరో ఉంటారు. మహీంద్ర థార్ కారు గురించి పత్రికల్లో, సోషల్ మీడియాలో ఏ చిన్న వార్త వచ్చినా సరే దానికి వేల సంఖ్యలో వ్యూస్ ఉంటాయి. అలాంటి వార్త ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తెల్లటి రంగులో ఉన్న మహీంద్ర థార్ కారు వరద నీటి వచ్చిన నీటిలో దూసుకుపోతూ కనిపించింది. సుమారు 650 ఎంఎం (0.65 మీటర్లు)లోతు నీటిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించింది. స్టాక్ థార్ 650 ఎంఎం లోతు నీటిలోనూ నడిచే సామర్థ్యం కలిగి ఉందని మహీంద్ర కంపెనీ వెల్లడించింది. ఇటీవల కాలంలో అకాల వర్షాలు భారీ స్థాయిలో కురుస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. నగరాల్లోని రోడ్లన్నీ ముంపునకు గురవుతున్నాయి. అలా వరద నీరు నిండిన ఓ రోడ్డుపై దూసుకుపోతున్న థార్ ఎస్ యూవీ వీడియో వైరల్ గా మారింది. అయితే నిర్ణీత స్థాయికి మించిన నీటిలో ప్రయాణం చేయకూడదని కంపెనీ తెలిపింది. ముఖ్యంగా నీటి మట్టం కారు గ్రిల్ ను మించకూడదు. ఎందుకంటే ఇంజిన్ సక్రమంగా పనిచేయాలంటే గాలి అవసరం. గాలిని లోపలకు తీసుకునేందుకు ఎయిర్ ఇన్ టెక్ ఉంటాయి. ఇంజిన్ సక్రమంగా పనిచేయడానికి అవి చ్చాలా అవసరం. సాధారణంగా వరద నీటితో నిండిన రోడ్లపై కారు ప్రయాణం చేసినప్పుడు నీరు ఇంజిన్ లోకి ప్రవేశించి ప్రమాదం ఉంది. దీని వల్ల దాని పనితీరుకు ఆటంకం కలుగుతుంది. పిస్టన్ సీజర్ కారణంగా ఇంజిన్ నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ రకమైన స్థితినే హైడ్రో లాక్ అని పిలుస్తారు. ఈ పరిస్థితిలో వాహనం విద్యుత్ భాగాలు పాడైపోతాయి. మహీంద్ర నుంచి విడుదలైన థార్ లైఫ్ స్టైల్ ఎస్ యూవీకి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అన్ని రకాల రోడ్లపై చక్కగా పరుగులు తీస్తుంది. దీని ధర రూ.13.16 లక్షల నుంచి రూ.17.62 లక్షల ఉంటుంది. ప్రస్తుత మార్కెట్ లో ఉన్న మారుతీ సుజుకి జిమ్నీ, ఫోర్స్ గూరా? తదితర మోడళ్లకు గట్టి పోటీ ఇస్తోంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 05 - 06 - 2025

# ఆలియా కేన్స్ ఆరంగేట్రం రెస్పాన్స్ ఇదీ



ఇండియా- పాక్ ఉద్రిక్తతల కారణంగా ఆలియా భట్ కేన్స్ 2025 ఆరంగేట్రాన్ని వాయిదా వేసుకుందని ప్రచారం సాగింది. కేన్స్ లో మొదటి రోజే ఆలియా అడుగుపెట్టాల్సింది...

కానీ అది జరగలేదు. దానికి కారణం భారత్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం.. అంటూ ప్రచారం సాగింది. ఎట్టకేలకు ఆలియా భట్ ఫ్రెంచ్ రివేరా వేదికగా జరుగుతున్న కేన్స్ ఉత్సవాల్లో పాల్గొంది. ఈ వేడుకల్లో ఆలియా ధరించిన ప్రత్యేకమైన డిజైనర్ దుస్తులు అందరి దృష్టిని ఆకర్షించాయి. కేన్స్ రెడ్ కార్పెట్‌పై తొలిసారి ఆరంగేట్రం చేస్తున్న ఆలియా ఆర్గాన్జా ఎనామెల్ ఫ్లోరల్ ఐవరీ రఫ్ఫుతో ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్-షోల్డర్ బస్టియర్ గౌనులో ప్రత్యక్షమైంది. ఈ లుక్ చాలా మందిని ఆకర్షించినా కానీ, 2017 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మల్లికా షెరావత్ మెర్మైడ్ గౌనును ఇమ్మిటేట్ చేసిందని నెటిజనులు గుర్తు చేశాయి. కేన్స్ లో మల్లిక చాలా సీనియర్. కొన్నేళ్ల పాటు రెడ్ కార్పెట్ లుక్స్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారగలిగింది. 2017లో మల్లిక పింక్ కలర్ అద్దిన, లేత గోధుమరంగు జార్జెస్ హోబెకా ఆఫ్-షోల్డర్ మెర్మైడ్ గౌనులో ఇండియన్ క్వీన్ లా కనిపించింది.

ఇప్పుడు మళ్లీ ఆలియా లుక్ దానిని గుర్తు చేసిందని నెటిజనులు కామెంట్ చేస్తున్నారు. అయితే ఆలియా ఆరంభ లుక్ అదిరిపోయిందంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ ఆలియా తన మేకప్ , హెయిర్ డిజైన్ ఎంపికతో కొంత నిరాశపరిచిందని అభిమానులు భావిస్తున్నారు.

ఒక నెటిజన్ వ్యాఖ్యానిస్తూ, ఈ దుస్తులు చాలా అందంగా ఉన్నాయి అని ప్రశంసించారు. ఆలియా నటిస్తున్న స్పై మూవీ ఆల్ఫా విడుదల కావాల్సి ఉంది. ఇందులో శార్వరి కూడా నటిస్తోంది. సంజయ్ లీలా భన్సాలీ లవ్ %డ% వార్‌లోను ఆలియా నటిస్తోంది. ఇందులో రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# సినిమా చిత్రం

## అనగనగా నయా ట్రెండ్‌కు శ్రీకారం చుడుతుందా?




ఇంతకుముందు ఏదైనా సినిమాలు చూడాలంటే థియేటర్లోనే చూడాలి. లేదంటే టీవీ ఛానెల్స్ లో చూడాలి. కానీ మారుతున్న జెనరేషన్ లో భాగంగా ఇప్పుడు ఓటీటీలు వచ్చేశాయి. పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు, రియాలిటీ షోలు సైతం ఈ ఓటీటీల్లోనే చూస్తున్నారు ఆడియన్స్. కరోనా ద్వారా ఈ ఓటీటీల వాడకం బాగా పెరిగింది. థియేటర్ రిలీజ్ కు ఇబ్బంది పడే ఎన్నో సినిమాలకు ఓటీటీలు దేవాలయాల్లా కనిపిస్తున్నాయి. అందుకే కోవిడ్ నుంచి చాలా సినిమాలు నేరుగా ఓటీటీలో రిలీజయ్యాయి. అంతేకాదు, థియేటర్ రన్ తర్వాత కూడా కొత్త సినిమాలు ఓటీటీలో రిలీజవుతుండటం చాలా కామన్. కానీ ఇప్పుడు దానికి రివర్స్ లో ఓటీటీలో రిలీజైన ఓ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వెళ్లబోతుంది. రీసెంట్ గా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కు వచ్చిన అనగనగా అనే సినిమాకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. విమర్శకులు సైతం ఈ సినిమాను ప్రశంసిస్తున్నారు. కొన్ని ఏరియాల్లో ఫ్రీ ప్రీమియర్లు వేస్తే అవి కూడా హౌస్ ఫుల్స్ అయ్యాయి.

ఈ సినిమా ప్రీమియర్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే అనగనగా సినిమాకు పెయిడ్ షో లు వేయనున్నట్టు ఆ సినిమాలో మెయిన్ లీడ్ గా నటించిన సుమంత్ తెలిపాడు. అయితే ఓటీటీలో రిలీజైన సినిమా ఇలా థియేటర్లలో రిలీజ్ చేయడం ఇదేమీ ఫస్ట్ టైమ్ కాదు. గతంలో కూడా కొన్ని సినిమాలను ఇలానే చేశారు కానీ అవేమీ పెద్దగా క్లిక్ అవలేదు. కానీ అనగనగా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ కావడంతో ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆ సినిమా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. లిమిటెడ్ స్క్రీన్స్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్న అనగనగా ఓ కొత్త ట్రెండ్ కు తప్పకుండా నాంది పలుకుతుందని మేకర్స్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఒకవేళ మ్యాజిక్ జరిగి థియేటర్లలో కూడా ఈ సినిమా హిట్ అయితే పలువులు దీన్ని ఫాలో అయ్యే ఛాన్సుంది. అలా అని ఏ సినిమాను పడితే ఆ సినిమాను ఓటీటీలో రిలీజ్ అయ్యాక థియేటర్లలోకి తీసుకొచ్చి రిలీజ్ చేస్తే మొదటికే మోసం వచ్చే ఛాన్స్ కూడా ఉంది. అయితే అనగనగా థియేట్రికల్ రిలీజ్ విషయంలో మాత్రం మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

## అప్పుడు అలా అన్న వాళ్లే ఇప్పుడు మెచ్చుకుంటున్నారు



నేచురల్ స్టార్ నాని హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా మంచి సక్సెస్ లో ఉన్నాడు. కోర్టు, హిట్3 సినిమాలతో నిర్మాతగా తక్కువ టైమ్ లో వరుస సక్సెస్‌లు అందుకున్న నాని, ఏం చేసినా దాని గురించి ఎంతో ఆలోచించే అడుగు ముందుకేస్తాడు. ఈ విషయం ఇప్పుడు మరోసారి స్పష్టమైంది. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని నటిస్తూ నిర్మించిన హిట్3 సినిమా నార్త్ లో కేవలం సింగిల్ స్క్రీన్స్ లో మాత్రమే రిలీజైందనే విషయం తెలిసిందే. ఈ విషయంలో రిలీజ్ టైమ్ లో నాని కొన్ని విమర్శలు కూడా ఎదుర్కొన్నాడు. అయితే నార్త్ లో ఏదైనా సినిమాను మల్టీప్లెక్స్ లో రిలీజ్ చేయాలంటే ఓటీటీ రిలీజ్ కనీసం 50 రోజుల తర్వాతే ఉండాలనేది అక్కడి రూల్. దానికి సదరు నిర్మాత ఒప్పుకుంటేనే మల్టీప్లెక్సుల్లో సినిమాలు ఆడతాయి. లేదంటే ఆడవు. హిట్3 సినిమా విషయంలో నాని ఆ రూల్ కు నో చెప్పి నెట్‌ఫ్లిక్స్ తో 28 రోజుల స్ట్రీమింగ్ కు డీల్ కుదుర్చుకుని, నార్త్ లో కేవలం సింగిల్ స్క్రీన్ రిలీజ్‌నే ప్లాన్ చేసుకున్నాడు. హిట్3 రిలీజయ్యాక తెలుగు రాష్ట్రాల్లో మిక్స్డ్ టాక్ తో మొదలై మంచి లాభాలనే తెచ్చిపెట్టింది. కానీ నార్త్ లో మాత్రం హిట్3 మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఇప్పుడు మే 29న హిట్3 నెట్‌ఫ్లిక్స్ లోకి వచ్చేస్తుంది. ఇదంతా చూస్తుంటే నాని హిట్3 ఓటీటీ విషయంలో తీసుకున్న డెసిషనే కరెక్ట్ అనిపిస్తుంది. ఎందుకంటే నార్త్ ఆడియన్స్ కు హిట్3 పెద్దగా ఎక్కలేదు. వారిని నమ్ముకుని మల్టీప్లెక్సుల డీల్ కు ఒప్పుకుని ఉంటే నెట్‌ఫ్లిక్స్ హిట్3 కోసం నానికి ఆఫర్ చేసిన మొత్తం రేటులో భారీ కోత పడేది. దీంతో నాని నష్టపోయేవాడు. అయితే ఇప్పుడు విషయం తెలుసుకున్న అందరూ నానిని ఈ విషయంలో మెచ్చుకుంటున్నారు. ఓ వైపు థియేటర్ రిలీజ్, ఓటీటీ రిలీజ్ కు గ్యాప్ ఉండాలని నిర్మాతలకు ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్న టైమ్ లో నాని లాంటి నిర్మాత తీసుకున్న నిర్ణయం వారిలో ఏమైనా మార్పును తీసు కొస్తుందేమో చూడాలి. ఒకటి మాత్రం నిజం, మేకర్స్ మంచి కంటెంట్ తో అలరించగలిగితేనే ఈ రోజుల్లో ఆడియన్స్ థియేటర్లకు వస్తున్నారు తప్పించి లేదంటే ఎంత స్టార్ క్యాస్టింగ్ ఉన్నా, ఎంత భారీ బడ్జెట్ సినిమా అయినా దాన్ని చూడాలనుకోవడం లేదు మన ప్రేక్షకులు.

## 157 లో మెగాస్టార్ శివ శంకర వర ప్రసాద్!



మెగాస్టార్ చిరంజీవి 157వ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. జూన్ నుంచి ప్లాన్ చేసుకున్నా? అనూహ్యంగా దర్శకుడు అనీల్ రావిపూడి శుక్రవారం నుంచే పట్టాలెక్కించారు. చిరంజీవితో పాటు ప్రధాన తారగణమంతా తొలి షెడ్యూల్ తొలి రోజు షూటింగ్ లో పాల్గొన్నారు. వాళ్లపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఇప్పటికే చిరంజీవి పాత్ర ఎలా ఉంటుందన్నది ముందే రివీల్ చేసారు. ఈ సినిమాలో చిరు మరో 'చంటబ్బాయి'లా హైలైట్ అవుతారని వినిపిస్తుంది. హిలేరియస్ ఎంటర్ టైనర్ లో చిరు పాత్ర చాలా కామిక్ గా ఉంటుందని ముందే రివీల్ చేసారు. చిరంజీవి చాలా కాలం తర్వాత ఎంతో ఇష్టపడి చేస్తోన్న కామెడీ చిత్రమిది. తాజాగా చిరు పాత్రకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఇందులో చిరంజీవి పాత్ర పేరు శివ శంకర వర ప్రసాద్ అట. ఈ పేరు ఇప్పటి జనరేషన్ చాలా మందికి తెలియదు. చిరంజీవి అసలు పేరు శివ శంకర వర ప్రసాద్. స్టార్ కాక ముందు ఇదే పేరుతో పిలవబడే వారు. స్టార్ అయిన తర్వాత స్క్రీన్ నేమ్ చిరంజీవి అయింది. అక్కడ నుంచి పెద్ద స్టార్ అవ్వడంతో మెగాస్టార్ అనే బిరుదు దక్కిం చుకున్నారు. అలా శివ శంకర వర ప్రసాద్ పరిశ్రమలో చిరంజీవిగా, మెగాస్టార్ గా ఎదిగారు. 157లో శివ శంకర వర ప్రసాద్ వాస్తవ పేరునే పెట్టే సాహసం అనీల్ చేసాడంటే? దాని వెనుక బలమైన రీజన్ ఉంటుంది. కెమెరా వెనుక చిరంజీవి ఎలా ఉంటారు? అన్నది పాత్రలో జోడించి ఉంటారని సందేహాలు వ్యక్తమవుతు న్నాయి. చిరంజీవి రియల్ క్యారక్టరైజేషన్ కూడా ఇందులో ఉంటుందంటున్నారు. చిరంజీవి నుంచి అనుమతి వచ్చాకే ఆయన వాస్తవ పేరు పాత్రకు పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమా టైటిల్ పై ఆసక్తి నెలకొంది. అనీల్ సినిమా టైటిల్స్ కూడా క్యాచీగా ఉంటాయి. స్టోరీనే బట్టే టైటిల్ పెడుతుంటాడు.

## జాన్వీకి టాలీవుడ్ లో మరో బంపరాఫర్?




బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తెలుగు సినిమాలపై ఎక్కువ ఫోకస్ చేసింది. తెలుగు సినిమాల్లోకి ఎంటరై సౌత్ సినిమాతో మంచి సంబంధాన్ని ఏర్పరచుకుంది జాన్వీ. తన తల్లి ఎక్కువగా సినిమాలు చేసి రాణించిన తెలుగులో సినిమాలు చేస్తే తల్లికి క్లోజ్ గా ఉండొచ్చనే భావనతో జాన్వీ టాలీవుడ్ పై ఎక్కువ ఫోకస్ చేసింది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన దేవర సినిమాతో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.

ఇప్పుడు జాన్వీకి తెలుగులో వరుస అవకాశాలొస్తున్నాయి. దేవర సినిమా రిలీజ్ కాకుండా సెట్స్ పై ఉన్నప్పుడే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్ది సినిమాలో ఆఫర్ ను కొట్టేసింది. తెలుగులో మొదటి సినిమాను ఎన్టీఆర్ తో చేసిన జాన్వీ, రెండో సినిమాను చరణ్ తో లైన్ లో పెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్దిని బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు. ఇందులో రామ్ చరణ్ అథ్లెట్ గా కనిపించనున్నాడు. కానీ పెద్దిలో జాన్వీ పాత్రకు సంబంధించిన వివరాలు మాత్రం ఇప్పటివరకు బయటకు రాలేదు. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న పెద్ది సినిమా జాన్వీకి తెలుగులో మరింత క్రేజ్ ను పెంచుతుందని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

ఇదిలా ఉంటే పెద్ది సినిమా రిలీజ్ కాకుండా ఆ సినిమా సెట్స్ పై ఉన్నప్పుడే జాన్వీకి తెలుగు నుంచి మరో ఆఫర్ కూడా రాబోతున్నట్టు సమాచారం. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా పాన్ ఇండియా డైరెక్టర్ అట్లీ డైరెక్షన్ లో తెరకెక్కనున్న సినిమాలో జాన్వీ నటించనుందని తెలుస్తోంది. జవాన్ లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత అట్లీ నుంచి రాబోతున్న సినిమా కావడంతో ఈ మూవీపై అందరికీ భారీ అంచనాలున్నాయి.

ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలో మృణాల్ ఠాకూర్, అనన్యా పాండే లాంటి హీరోయిన్లు నటించనున్నారని ఇప్పటికే వార్తలొచ్చాయి. అయితే ఇప్పుడదే సినిమాలో ఓ హీరోయిన్ గా జాన్వీ కపూర్ ను కూడా తీసుకోవాలని మేకర్స్ భావిస్తున్నారట. అన్నీ కుదిరి ఈ సినిమాలో కూడా జాన్వీ ఛాన్స్ అందుకుంటే టాలీవుడ్ లో జాన్వీ కెరీర్ కు ఇక తిరుగుండదని చెప్పొచ్చు.

## కుబేర గోల.. ఫ్యాన్స్ కోపాన్ని చిటికెలో తగ్గించేశారు



జూన్ 20న పాన్ ఇండియా రిలీజ్‌కు సిద్ధమవుతున్న ధనుష్ %-% నాగార్జున కాంబో చిత్రం కుబేరా ఓ చిన్న సంఘటనతో సోషల్ మీడియాలో పెద్ద హంగామా రేపింది. టాలెంటెడ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలున్నాయి. కానీ మే 25న విడుదలయ్యే టీజర్‌కి సంబంధించిన ప్రకటనలో తలెత్తిన చిన్న అపోహ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఓ పోస్టర్‌తోనే ఈ గందరగోళం మొదలైంది. కుబేరా చిత్ర యూనిట్ మే 23న టీజర్ రిలీజ్ డేట్ ప్రకటించగా.. ఆ పోస్టర్‌లో నాగార్జున ఒక్కరే కనిపించడం ధనుష్ ఫ్యాన్స్‌కి నచ్చలేదు. వెంటనే సోషల్ మీడియాలో /kubera-boy-cott- అనే హ్యాష్‌ట్యాగ్‌తో ట్రెండ్ మొదలైంది. ధనుష్‌ను తప్పించి నాగార్జునను మాత్రమే హైలైట్ చేయడంపై అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే కుబేరా టీమ్ అసలైన ఉద్దేశం కొద్దిసేపటికే బయటపడింది. నాగార్జున సినీ రంగ ప్రవేశానికి 39 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన్ను ప్రత్యేకంగా హైలైట్ చేయడమే ఆ పోస్టర్ ఉద్దేశమని వెల్లడైంది. దీని వెంటనే..

20 నిమిషాల్లోనే ధనుష్ పాత్రను హైలైట్ చేసే మరో టీజర్ పోస్టర్ రిలీజ్ చేశారు. దీంతో పాటు ధనుష్ ఫ్యాన్స్ కోపాన్ని చల్లార్చే విధంగా స్పందించారు మేకర్స్. ఈ వివరణతో ధనుష్ ఫ్యాన్స్ కూడా శాంతించారు. బహుశా మేకర్స్ ముందుగా ప్లాన్ చేసిన విధంగా ఒక్కొక్కరి క్యారెక్టర్ పోస్టర్‌ల ద్వారా టీజర్‌ను ప్రమోట్ చేయాలనుకున్నారని అర్థమవుతోంది. కానీ అభిమానులు ముందుగా దాని వెనుక ఉద్దేశాన్ని అర్థం చేసుకోకపోవడంతో ఈ అపోహకు దారి తీసింది. ఇలాంటివి గతంలో కూడా అనేకసార్లు చోటు చేసుకున్నాయి.

స్టార్ హీరోలకు సంబంధించిన సినిమాల్లో అభిమానుల మధ్య ఈ తరహా పొరపాట్లు సర్వసాధారణమే. ముఖ్యంగా సోషల్ మీడియా యుగంలో నిమిషాల వ్యవధిల్లో ట్రెండ్‌లు మారిపోతుంటాయి. అయితే, మేకర్స్ స్పందన త్వరగా వచ్చినందున ఈ వివాదం పెద్దగా కొనసాగకుండా ముగిసింది. ఇక మే 25న రాబోతున్న కుబేరా టీజర్ పై భారీగా అంచనాలున్నాయి. సినిమా లుక్, కంటెంట్, మ్యూజిక్ అన్నీ కొత్తగా ఉండబోతున్నాయని టాక్. నాగార్జున పాత్రలో కొత్తదనం ఉంటుందని ఇప్పటికే టీజర్ పోస్టర్ సూచిస్తోంది. ధనుష్ అభిమానులు కూడా వెంటనే మద్దతు ప్రకటించడంతో, ఈ సినిమా ప్రమోషన్‌కు మించిన హైప్ కలిగించిందనే చెప్పాలి. త్వరలో టీజర్ విడుదలవుతుండగా.. సినిమా ఎలాంటి విజయం సాధిస్తుందో చూడాలి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332